ప్రజాశక్తి
బుధవారం 4 డిసెంబర్ 2024
8 పేజీలు




ఎన్‌టిఆర్



కృష్ణా

తెగ తాగేస్తున్నారు



- నూతన పాలసీతో ప్రతీ గల్లీలో మద్యం
- రెండు నెలల్లోనే గతేడాది కంటే అధిక విక్రయాలు
- విచ్చలవిడిగా బెల్టుషాపుల ఏర్పాటు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

నూతన పాలసీతో గల్లీలోకి మద్యం అందుబాటులోకి వచ్చింది. లైసెన్స్ పొందిన మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారి తమ పరిధిలో అనేక ప్రాంతాల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు ఏర్పాటు చేశారు. గల్లీగల్లీకి మద్యం అందుబాటులోకి వచ్చిన ఫలితంగా లిక్కర్, బీరు విక్రయాలు అనూహ్యంగా పెరిగాయి. గత ఏడాదితో పోల్చుకుంటే అక్టోబర్, నవంబర్ రెండు నెలల వ్యవధిలో 48,352 కేసుల లిక్కర్, 20,002 కేసుల బీరు విక్రయాలు పెరగడం దీనికి నిదర్శనంగా నిలుస్తుంది.

నూతన మద్యం పాలసీలో ప్రభుత్వ మద్యం దుకాణాల స్థానంలో కృష్ణాజిల్లాలో 123 ప్రయివేటు దుకాణాలు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది అక్టోబర్ 16వ తేదీ నుంచి ప్రయివేటు లైసెన్స్ మద్యం దుకాణాల్లో విక్రయాలు మొదలెట్టారు. ఈ నెలలో డిపో నుంచి అత్యధిక కేసులు కొనుగోలు చేశారు. రూ.109 కోట్ల 10 లక్షల విలువైన 1,34,172 కేసుల లిక్కర్, 31,732 బీరు కేసులు అమ్మకాలు జరిగాయి. నవంబర్ నెలలో రూ.80 కోట్ల 71 లక్షల 83 వేల విలువైన 1,12,117 కేసుల లిక్కర్, 33,024 కేసుల బీరు విక్రయించారు.

గతేడాదికన్నా అధికంగా...

2023 అక్టోబర్ నెలలో రూ.89 కోట్ల 45 లక్షల విలువైన బ్రాందీ, విస్కీ, చీప్ లిక్కర్ 99,243 కేసులు, బీరు 22,604 కేసులు విక్రయించారు. దీంతో పోల్చుకుంటే ఈ ఏడాది అక్టోబర్‌లో 34,928 కేసులు 31 శాతం లిక్కర్, 9,119 కేసుల బీరు 40 శాతం విక్రయాలు పెరిగాయి. 2023 నవంబర్ నెలలో రూ.86 కోట్ల 13 లక్షల 51 వేల విలువైన 98, 694 కేసుల లిక్కర్, 22141 కేసుల (మిగతా 2లో)



పత్తి కొనుగోలుపై సమీక్ష నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

నేటి నుండి పత్తి కొనుగోళ్లు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

పత్తి రైతులకు కనీస మద్దతు ధర కల్పించే విధంగా ఎన్‌టిఆర్ జిల్లాలో ఐదు వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో 14 జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ పత్తి కొనుగోలు ప్రారంభించిందని, ప్రజాప్రతినిధులు అభ్యర్థన, రైతుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బుధవారం నుంచి జగ్గయ్యపేట, కంచికచర్ల, నందిగామ, మైలవరం మార్కెట్‌యార్డుల్లోనూ కొనుగోళ్లు జరగనున్నాయని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో పత్తి రైతులకు ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు జరిపే విధంగా జిల్లాలో ప్రారంభించవలసిన కొనుగోలు కేంద్రాలపై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ), మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ కమిటీ సెక్రటరీలు, బయ్యర్లతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా కలెక్టరేట్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ (మిగతా 2లో)



సమావేశంలో మాట్లాడుతున్న పుస్తక మహోత్సవం సమన్వయకర్త విజయకుమార్

పది రోజుల పాటు పుస్తక సంబరం

- జనవరి 2 నుంచి 12 వరకు నిర్వహణ
- విజయవాడ పుస్తక మహోత్సవం బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడ 35వ పుస్తక మహోత్సవాన్ని పది రోజుల పాటు జనవరి 2 నుంచి 12వ తేదీ వరకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యాలయంలో మంగళవారం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో పుస్తక మహోత్సవ సమన్వయకర్త డి.విజయకుమార్ మాట్లాడుతూ ఈ ఉత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు కె.లక్ష్మయ్య మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు మాత్రమే కాదని, సాహిత్యం, కళా రంగాలు కూడా అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం, పౌర సమాజం సహకారంతోనే పుస్తక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించగల్గుతున్నట్లు చెప్పారు. బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యదర్శి టి.మనోహర్ నాయుడు మాట్లాడుతూ 35వ పుస్తక మహోత్సవ ప్రాంగణానికి పిడికిటి రామకోటేశ్వరరావు (సాహితీ నవజీవన్ బుక్ లింక్స్ మాజీ అధినేత), ప్రధాన సాహిత్య వేదికకు చెరుకూరి రామోజీరావు (ఈనాడు గ్రూపు సంస్థల మాజీ చైర్మన్), ప్రతిభా వేదికపై రతన్ టాటా (టాటా గ్రూపు మాజీ చైర్మన్) పేర్లు పెట్టటం జరిగిందన్నారు. జనవరి 2వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పుస్తక ప్రదర్శన ప్రారంభోత్స సభ అనంతరం పిడికిటి రామకోటేశ్వరరావు, చెరుకూరి రామోజీరావు, రతన్ టాటా సంస్మరణ సభలు జరుగుతాయన్నారు. ఈ సారి పుస్తక మహోత్సవంలో (మిగతా 2లో)

సిబిఐ అంటూ వాట్సాప్ కాల్ 3 లో

ధాన్యం కొనేవారేరీ..? 5 లో

6 నుంచి 'కృష్ణవేణి సంగీత నీరాజనం'

ప్రజాశక్తి-భవానీపురం: రాష్ట్రంలోని సంగీత ప్రియులను అలరించే విధంగా ఈ నెల 6 నుండి 8 వరకు 'కృష్ణవేణి సంగీత నీరాజనం' పేరిట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసులు పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి వి.వినయ్‌చంద్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, కేంద్ర సంగీత నాటక అకాడమీ, రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సంగీత కళాకారులు పాల్గొంటారని పేర్కొన్నారు. కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాలు విజయవాడలోని మూడు ప్రాంతాలు తుమ్మలపల్లి కళాక్షేత్రం, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, కృష్ణా రివర్ ఘాట్ ప్రాంతాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సంగీత ఉత్సవం ప్రారంభ కార్యక్రమానికి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొనున్నారని తెలిపారు. ఈ సంగీత ఉత్సవాన్ని శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రారంభించనున్నామని అయన తెలిపారు.

వికలాంగులకు అన్ని విధాలా సహకారం

- స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్షాళన దిశగా అడుగులు
- రాష్ట్ర స్త్రీ, శిశ, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి



మాట్లాడుతున్న సూర్యకుమారి

ప్రజాశక్తి-విజయవాడ

వికలాంగులు స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, తమతో పాటు మరికొంత మందికి ఉపాధి కల్పించే సామర్థ్యం స్వయం ఉపాధికి ఉంటుందని రాష్ట్ర స్త్రీ, శిశు విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి అన్నారు. మంగళవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా విజయవాడ, మొగల్రాజపురం, సిద్ధార్థ అకాడమీ ఆడిటోరియంలో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ సభాధ్యక్షత వహించగా సూర్యకుమారి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలతో పోల్చితే చట్టాలు, విధానాల అమల్లో ముందంజలో ఉన్నామని, (మిగతా 2లో)

మెగా పిటిఎం విజయవంతానికి సన్నద్ధంకండి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 7న పాఠశాల విద్యావ్యవస్థకే అతిపెద్ద పండగగా రాష్ట్ర వ్యాప్తంగా మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాన్ని (మెగా పీటీఎం) నిర్వహించనుందని.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పాఠశాల విద్యాశాఖ అధికారులు, సమన్వయ శాఖల అధికారులు కషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (ఎంపీటీఎస్) సన్నద్ధతపై ఎంఈవోలతో పాటు వివిధ శాఖల అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం పాఠశాలల పటిష్టతకు, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిని నిర్మిస్తుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని, ఈ కార్యక్రమం ద్వారా పిల్లల చదువు, ప్రవర్తన, క్రమశిక్షణ తదితర వివరాలను తల్లిదండ్రులు తెలుసుకోవచ్చన్నారు. ఇంతటి ప్రాధాన్యమున్న కార్యక్రమానికి పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని,



సమన్వయ శాఖల అధికారులకు నిర్దేశించిన బాధ్యతలను తు.చ. తప్పకుండా పాటించాలని సూచించారు. పారిశుద్ధ్యం, ఆవరణ సుందరీకరణ, సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహణ, నిరంతర విద్యుత్ సరఫరా, హెూలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టుల పంపిణీ, ఆరోగ్య బుక్‌లెట్ల పంపిణీ, అతిథులకు, తల్లిదండ్రులకు ఆహ్వానం తదితరాలకు చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్న ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు ఏ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నా.. పార్టీ జెండాలు, కండువాలు, రంగులు వేసుకొని రావద్దని విజ్ఞప్తి చేయాలని సూచించారు. తల్లిదండ్రులకు ఆహ్వానం పలకడం దగ్గరి నుంచి కామన్ లంచ్ వరకు ప్రతి కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ సమావేశంలో డీఈవో యూవీ సుబ్బారావు, డీసీపీ ఎం.కష్ణమూర్తి నాయుడు, వీఎంసీ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, నందిగామ ఆర్‌డీవో కె.బాలకష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీపీవో పి.లావణ్యకుమారి పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

వికలాంగులకు అన్ని విధాలా సహకారం

ఇంకా సమర్థవంతంగా కార్యక్రమాల అమలుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ సమూలంగా మారబోతోందని, ఇప్పటికే రెండు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా పరిశీలించడం జరిగిందన్నారు. స్వయం ఉపాధి ద్వారా మరో 50 మందికి ఉపాధి కల్పించవచ్చని, ఇందుకు ప్రభుత్వం పరంగా అన్నివిధాలా సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతోందన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు రూ.ఆరు వేల పెన్షన్ అందిస్తోందన్నారు. తేలిగ్గా ఉపకరణాలు పొందేందుకు అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ విధానం గురించి, బ్రెయిలీ లిపి పాఠ్యపుస్తకాల గురించి విభిన్న ప్రతిభావంతులు, వయోవద్ధుల సంక్షేమ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎంఎ కుమార్ రాజా వివరించారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులైన ఉద్యోగులకు ప్రతిభా సర్టిఫికెట్లు అందజేశారు. ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు తదితర ఉపకరణాలు అందజేశారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కషిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, కార్యకర్తలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.కామరాజు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తెగ తాగేస్తున్నారు

బీరు విక్రయించారు. ఈ ఏడాది 13,423 కేసుల లిక్కర్, 10, 883 కేసుల బీరు విక్రయాలు పెరిగాయి. అయితే అక్టోబర్ నెలలో చీప్ లిక్కర్ ధర తగ్గించడంతో లిక్కర్ డిపో ఆదాయం రూ.5 కోట్ల 41 లక్షల 68 వేలు తగ్గింది.

పెనాల్టీతో బెల్ట్ షాపులు ఆగేనా

కృష్ణాజిల్లాలో లైసెన్స్ మద్యం దుకాణాలు, బార్లుకన్నా ఎక్కువ సంఖ్యలో గల్లీగల్లీకి బెల్ట్‌షాపులు విస్తరించాయనే విమర్శలు వినవస్తున్నాయి. ఎక్సైజ్ శాఖ మొక్కుబడిగా కేసులు నమోదు చేసినా బెల్ట్‌షాపుల నియంత్రణ జరగలేదు. ఈ క్రమంలోనే మొదటిసారి హెచ్చరికగా బెల్ట్‌షాపుకు మద్యం సరఫరా చేసే లైసెన్స్ దుకాణ యజమానికి రూ.5 లక్షలు జరిమానా వేయడానికి వీలుగా తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. రెండో సారి సరఫరా చేస్తే లైసెన్స్ రద్దు చేస్తామని ప్రకటించింది. మద్యం సిండికేట్ కొందరు ప్రజాప్రతినిధులకు సేల్స్‌లో పర్సెంటేజీలు ఇచ్చి ప్రసన్నం చేసుకుందనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ బెల్ట్‌షాపుల నియంత్రణకు ఏ మేరకు చర్యలు తీసుకుంటుందనేది చర్చనీయాంశమైంది.

పది రోజుల పాటు పుస్తక సంబరం

సాహిత్య కళారంగాలకు చెందిన ఆరుద్ర, దాశరధి కృష్ణమాచార్యులు, నాజర్ (బుర్రకథ పితామహుడు), నార్ల చిరంజీవి, ఆలూరి భైరాగి, ఎన్.నటరాజన్, శారద, భానుమతి శత జయంతి సభలు జరుగుతాయని చెప్పారు. జనవరి 6వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక పీబీ సిద్ధార్థ కళాశాల నుంచి పుస్తక మహోత్సవ ప్రాంగణం వరకు పుస్తకప్రియుల పాదయాత్ర జరుగుతుందన్నారు. ప్రతిరోజూ సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు నాకు నచ్చిన పుస్తకం, నన్ను ప్రభావితం చేసిన పుస్తకం, నన్ను మార్చిన పుస్తకం అనే అంశంపై ఎవరైనా మాట్లాడవచ్చని, అందుకోసం ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పుస్తక మహోత్సవంలో జాతీయ, అంతర్జాతీయ, ప్రభుత్వ ప్రచురణ సంస్థలు, తెలుగు ప్రచురణల సంస్థలతో 200లకు పైగా స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. సొసైటీ గౌరవాధ్యక్షుడు బెల్లం బాబ్జి మాట్లాడుతూ ఈ ఉత్సవంలో శ్రీశ్రీ మహాప్రస్థానం వెలువడి 75 సంవత్సరాలైన సందర్భంగా 'గ్రంథాలయాల పునర్వికాసానికి ఉద్యమిద్దాం' అనే అంశంపై సదస్సు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సాహిత్య కార్యక్రమాల సమన్వయకర్త గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ పుస్తక మహోత్సవం నిర్వహణలో సొసైటీ తీసుకునే నిర్ణయాలకు తన వంత సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బుక్ ఫెస్టివల్ సొసైటీ ఉపాధ్యక్షుడు జేపీ జక్కంపూడి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి కొండపల్లి రవి పాల్గొన్నారు.

పోలీసుల చర్య దారుణం : అంబటి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడకు చెందిన వైసిపి నాయకులు, న్యాయవాది పూనూరు గౌతంరెడ్డిపై ఫాల్స్ కేసు నమోదు చేయడమే గాక, ఆయనను అరెస్ట్ చేయడానికి పోలీసులు చేసిన అరాచకం, హడావుడి, దొంగల్లాగా వారి ఇంటిపై చేసిన దాడి వ్యవహారంలో ప్రయివేటు కంప్లైంట్ వైసి, పోలీసులను కోర్టులో నిలబెడతామని మాజీ మంత్రి, వైసిపి నాయకులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నగరంలోని గౌతంరెడ్డి ఇంటి వద్ద నుంచి పలువురు వైసిపి నాయకులతో కలిసి అంబటి రాంబాబు విలేకరులతో మాట్లాడారు. సత్యనారాయణపురంనకు చెందిన గండూరి ఉమామహేశ్వర శాస్త్రి ఇచ్చిన పిర్యాదు ఆధారంగా విజయవాడ సత్యనారాయణపురం పోలీసులు గత నెల 6వ తేదీన గౌతంరెడ్డిపై ఒక ఫాల్స్ కేసును వివిధ సెక్షన్ల కింద నమోదు చేశారన్నారు. సివిల్ డిస్ప్యూట్ నుంచి ఉద్భవించిన ఈ ఫాల్స్ కేసును...అది ఫాల్స్ కేసా, లేక జన్యుఅయిన కేసా అనేది తేల్చాల్సింది న్యాయస్తానం మాత్రమేనని అన్నారు. అయితే గత నెల 12వ తేదీన గౌతంరెడ్డిన అరెస్ట్ చేసేందుకు అర్ధరాత్రి వేళ ఆయన ఇంటి వద్దకు చేరుకున్న పోలీసులు...ప్రధాన ద్వారం గుండా ప్రవేశించకుండా, ఇంటి వెనుక బాగంలోని కిచెన్ డోర్ కిటికీ అద్దాలను పగలకొట్టి, ఐదారుగురు పోలీసులు దొంగల్లా లోపలికి ప్రవేశించి, ఇంటి మెయిన్ డోర్ తెరిచి, పోలీసులు ఇంట్లోకి వెళ్లారని, ఆ సమయములో బెడ్ రూమ్‌లో గౌతంరెడ్డి భార్య ఒక్కరే నిద్రిస్తున్నారని, ఆ సమయుమలో పోలీసులు చేసిన అరాచకం, హడావుడికి ఆమె భయాందోళనకు గురయ్యారని అన్నారు. చట్టబద్ధమైన సమాజంలో ఉన్న పోలీసులు చేయాల్సిన పని ఇలానేనా అని ప్రశ్నించారు. దీనికి రాష్ట్ర డిజిపి, నగర పోలీసు కమిషనర్ బాధ్యత వహించాలని, మీ ఆదేశాల మేరకు మాత్రమే పోలీసులు దొంగల్లాగా ఇంట్లోకి ప్రవేశించి, అరాచకం, గుండాయిజం సృష్టించారని విమర్శించారు. రాష్ట్ర హోంమంత్రి కూడా దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు

మాట్లాడుతూ నందిగామ, మైలవరం, కంచికచర్ల, జగ్గయ్యపేట, తిరువూరు మండలాల్లో ప్రధానంగా పత్తిని రైతులు పండిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా నోటిఫై చేసిన జిన్నింగ్ మిల్లులతో పాటు ఈ నెల 4వ తేదీ బుధవారం నుంచి జగ్గయ్యపేట, మైలవరం, కంచికచర్ల, నందిగామ మార్కెట్ యార్డులలో కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రారంభించాలని స్పష్టం చేశారు. క్వింటాకు సీసీఐ నిర్ణయించిన కనీస మద్దతు ధర రూ.7521కు కొనుగోలు చేయాలన్నారు. రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు ఆరబెట్టి, సీసీఐ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలన్నారు. రైతుల వద్ద పత్తి కొనుగోలు చేసేంత వరకు సీసీఐ కొనుగోలు కేంద్రాలు తెరిచి ఉంటాయన్నారు. పత్తిని రైతులు ప్లాస్టిక్ సంచులలో కాకుండా లూజు, గన్నీ బ్యాగులలో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. రైతులు తమ పత్తి పంటను మార్కెట్ యార్డులో విక్రయించుకునేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి నందిగామ 9182361191, మైలవరం 9182361471, కంచికచర్ల 9182361472, జగ్గయ్యపేట 9182361470 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ జేడీ కె.శ్రీనివాసరావు, సీసీఐ అసిస్టెంట్ మేనేజర్ హెచ్ రామప్రసాద్, మార్కెటింగ్ డీడీ పి.లావణ్య, ఏడీ కె.మంగమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఎస్‌ఐ బాలసుబ్రమణ్యం

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : విద్యార్థులు సెల్‌ఫోన్ కు స్వస్తి పలకాలని చల్లపల్లి ఎస్సై పిఎస్‌సి సుబ్రహ్మణ్యం సూచించారు. మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ శివారు రామనగరంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సామాజిక వారంలో భాగంగా 3-5 వ తరగతి విద్యార్థులకు న్యూస్ పేపర్ మేకింగ్, ఆర్ట్, స్టేట్ వైడ్ ఫుడ్ కార్నివాల్, క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం చేయలన్నారు. పోటీలలో పాల్గొని గెలిచిన విద్యార్థుల కు ఆయన బహుమతులు ప్రదాం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి సురేష్ చప్రైమరీ ఇన్ ఛార్జ్ ఎస్తేరు రాణిచ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని కార్మికుల నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : ఖాళీ కడుపుతో పస్తులుండి రోగులకు సేవలు చేస్తున్నా సఫాయి కాంట్రాక్టర్ గత 3 నెలల నుండి జీతాలు చెల్లించకుండా తమతో పనులు చేయిస్తున్నాడని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ శానిటేషన్ సఫాయి మహిళా కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అన్నే నరసింహారావు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద ఏఐటియుసి అనుబంధ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ శానిటేషన్ సఫాయి మహిళా కార్మికులు 3నెలల జీతాలు చెల్లించాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్‌బాబు, కార్యదర్శి చింతలూరి సత్యనారాయణలు మాట్లాడారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల కార్మికుల కాంట్రాక్టు చేస్తున్న కాంట్రాక్టర్ మూడు నెలల నుంచి జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. రూ.16వేలు జీతం ఇస్తామని చెప్పి పిఎఫ్‌లు కడుతున్నట్లు మోసం చేసి రూ.8వేలు మాత్రమే చెల్లిస్తున్నాడన్నారు. పిఎఫ్‌లు కూడ 3సం॥ల నుండి చెల్లిస్తున్నట్లు నమ్మబలికి కట్టకుండా మోసం చేస్తునట్లు తెలిపారు. కార్మికులు వడ్డాది రమణమ్మ, కనుమూరి విజయలక్ష్మీ, వెల్పుల ధనలక్ష్మీ, మాతంగి మేరిమ్మ, దొండపాటి పద్మావతి పాల్గొన్నారు.

నీటి సంఘాల ఎన్నికలకు శిక్షణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సాగునీటి సంఘాలు ఎన్నికలకు సంబంధించి ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం తహశీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 5న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్నట్లు తెలిపారు. మండలంలో త్రిలోచనాపురం నీటి సంఘానికి జడ్పీహెచ్ హైస్కూల్ మూలపాడు, కవులూరు సంఘానికి సంబంధించి జడ్పీహెచ్ హై స్కూల్ కవులూరు, రాయనపాడు సప్లై ఛానల్ కు సంబంధించి పాత పంచాయతీ కార్యాలయం రాయనపాడు, గోవిందప్ప ట్యాంకు ఈల ప్రోలు సంబంధించి జడ్పీహెచ్ హై స్కూల్, గుంటుపల్లి లో, జమీ నవ పోతవరం పెద్ద ట్యాంకు సంబంధించి ఎంపీపీ స్కూల్ కేతనకొండ, త్రిలోచనాపురం ఎర్ర ట్యాంకు సంబంధించి ఎంపీపీ స్కూల్ త్రిలోచ నాపురంలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 8న ఎక్స్ ఆర్డినరీ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి బీసీలకు సభ్యులను ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ లను

సిబిఐ అంటూ వాట్సాప్ కాల్

- రూ.50 వేలు డిమాండ్

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : అరెస్టులు, కేసుల పేరుతో ఫోన్లు చేసి సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి నుంచి డబ్బు గుంజుతున్న సైబర్ నేరగాళ్ల ఉచ్చులోంచి హనుమాన్‌జంక్షన్‌కు చెందిన ఓ వ్యక్తి త్రుటిలో తప్పించుకున్నారు. మీ కుమారుడ్ని అరెస్టు చేశామని, విడిచిపెట్టాలంటే తక్షణం రూ.50 వేలు చెల్లించాలంటూ వాట్సాప్ కాల్‌లో పలుమార్లు బెదిరింపులకు దిగారు. ఇదంతా నిజమేనని నమ్మి తీవ్ర ఆందోళనకులోనైన సదరు తండ్రి స్నేహితుడి భరోసాతో వీరి బారి నుంచి బయపడ్డారు. వివరాల ప్రకారం హనుమాన్‌జంక్షన్‌కు చెందిన బోయపాటి వరప్రసాద్ సోమవారం ఉదయం 11 గంటల సమయంలో వ్యక్తిగత పని మీద గుంటూరు బయలుదేరారు. కొంత దూరం వెళ్లగానే ఆయనకు సీబీఐ పోలీస్ అనే పేరుతో వాట్సాప్ కాల్ వచ్చింది. మీ కుమారుడి పేరు సాయి మోక్షజ్ఞ కదా, ఆస్ట్రేలియాలో ఉంటున్నాడు కదా, ఇక్కడ ఓ కేసులో చిక్కుకున్నాడు, అరెస్టు లేకుండా విడిచి పెట్టాలంటే రూ.50 వేలు తక్షణమే తాము చెప్పే నంబరుకు గూగుల్‌పే చేయాలంటూ బెదిరించారు. మీరు డబ్బులు పంపకపోతే మీ కుమారుడ్ని చిత్రహింసలు పెడతామంటూ పోలీసు సైరన్ల హడావుడి, ఎవర్నో కొడుతుంటే బాధ తాళలేక అరుస్తున్న విధంగా శబ్దాలు విన్పించారు. దీంతో ఠారెత్తిపోయిన వరప్రసాద్ డబ్బులు ఇచ్చేందుకు సిద్ధమైపోయారు. ఈ సమయంలో పక్కనే ఉన్న స్నేహితుడు వేగిరెడ్డి హరిచక్రవర్తి ఫోన్ తీసుకుని వివరాలడిగేందుకు ప్రయత్నించారు. యువర్ సన్ అరెస్టెడ్ అని ఒక మగ గొంతు, ప్లీజ్ స్టాప్, డోంట్ టార్చర్ హిమ్ అంటూ మరో ఆడ గొంతు విన్పించారు. ఇందతా సైబర్ నేరగాళ్ల వ్యూహంగా గుర్తించిన చక్రవర్తి స్నేహితుడికి ధైర్యం చెప్పి, ఆస్ట్రేలియాలో ఉన్న కుమారుడితో మాట్లాడించడంతో కథ సుఖాంతమైంది.

రేషన్ డీలర్‌పై కేసు నమోదు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నగర పరిధిలోని మలకాపట్నం రేషన్ షాప్ నంబర్ 57ను పిడిఎస్ డిటి సభాన్ భీ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నిబంధనల ప్రకారం రేషన్ షాపులోని సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా బియ్యం బస్తాలలో 36 బస్తాలు తక్కువగా వుండడం గుర్తించి 6ఎ సెక్షన్ ప్రకారం డీలర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రేషన్ షాపుల్లో డీలర్లు ఏ విధమైన అవకతవకలు పాల్పడిన ,తన దష్టికి వచ్చినా కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీ లో అర్ ఐ టి శేఖర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



డ్రైనేజీల్లో పూడిక తీయించాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో చిన్నపాటి వర్షానికి డ్రైనేజీలు పొంగి రోడ్లపై ప్రవహిస్తున్నాయని అందువల్ల డ్రైనేజీల మరమ్మతులు నిర్వహించి పూడిక తీయించాలని జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు ఎంపీడీవో ఎం మరియాదేవి తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం అధికారులను కలిసి ఆమనగడ్డలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దష్టికి తెచ్చారు. యుటిలు ఊడిపోవడం వలన అండర్ డ్రైనేజీ ప్రవాహం ఆగిపోతుందని, దీనితో ఎక్కడికక్కడ డ్రైనేజీ నీరు ఆగిపోయి రోడ్లపై ప్రవహించడంతోపాటు విపరీతంగా దోమలు పుట్టి ప్రజ లు రకరకాల వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. అందువల్ల అధికారులు స్పందించి అవనిగడ్డలో డ్రైనేజీ ప్రక్షాళన చేసి యు టిల పూడిక తీయించి ప్రజలు ఆరోగ్యకరంగా జీవించేందుకు అవకాశం కల్పించాలని వీరబాబు కోరారు. ఆయనతోపాటు జనసేన కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ మృతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : .దేవరపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత మాజీ ఎంపీటీసీ భీమవరపు వెంకటేశ్వర రెడ్డి (60)మంగళవారం మృతి చెందారు. సెంటర్లోని మీ సేవ కేంద్రం వద్ద నిలబడి మాట్లాడుతూ ఒక్కసారిగా కుప్పకూలి వెనకకు పడిపోవడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచారని బంధులు తెలిపారు. ఆయనకు భార్య, కుమారుడు వున్నారు.



సాయం చేస్తున్న దృశ్యం

హెల్పింగ్ హ్యాండ్స్ వితరణ

ప్రజాశక్తి గూడూరు : గూడూరు మండలం మల్లవోలు దళిత వాడకు చెందిన గుమ్మడి కృష్ణ అనే నిరుపేద కళాకారుడు చనిపోవడంతో అదే గ్రామానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ మంగళవారం ఈయన అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాధ్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెలలో ఆరుగురికి 5000 రూపాయలు చొప్పున మొత్తం 30 వేల రూపాయలు హెల్పింగ్ హాండ్స్ ద్వారా సహాయం చేశామని తెలిపారు. నెహ్రూ మాస్టర్, దళితవాడకు చెందిన పెద్దలు పాల్గొన్నారు.

వక్ఫ్ యాక్టు సవరణ బిల్లును వ్యతిరేకించాలి



ప్రజాశక్తి - గుడివాడ : రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో వక్ఫ్ యాక్ట్ (2024) సవరణ బిల్లుని వ్యతిరేకించాలని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా చిస్తి కోరారు. ఈ అవగాహన సదస్సు ముబారక్ సెంటర్ వద్ద ఉన్న బైపాస్ రోడ్డులో అంజుమాన్ భవన్లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా పాల్గొన్న అబ్దుల్లా చిస్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి చర్యలను ఖండిస్తూ ముస్లింలకు ఉన్నటువంటి హక్కుల్ని నష్టపరిచే విధంగా ఉందని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సవరణలను లౌకిక వాదులు అందరూ కూడా ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ది కష్ణాజిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దూస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి , రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ టి. లక్ష్మణరావు, ది కష్ణ జిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ అలియాస్ అమీర్, గుడివాడ అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ మహమ్మద్ ఖాసిం(అబూ), హెచ్‌కెజిఎన్ లారీ ట్రాన్స్పోర్ట్ అబ్దుల్ తాజుద్దీన్‌లు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మెరుగు జోజి కరెంట్ షాక్ తగిలిమతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసుల సమాచారం అందుకుని విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్ పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

భర్తను హత్య చేసిన భార్య



మృతుడు కత్తి చిన్న

ప్రజాశక్తి - గుడివాడ : భార్యాభర్తల మధ్య అనుమానపు విబేధాలు నేపథ్యంలో భర్త పీక కోసి హత్య చేసిన సంఘటన గుడివాడలో చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం స్థానిక రైల్‌పేటకు చెందిన కత్తి చిన్న, జ్యోతిలు ఛోరీలు చేస్తూ ఇప్పటికే ఐదు చోరీ కేసుల్లో కేసులలో నిందితులుగా ఉన్నారు. గత కొంతకాలంగా ఒకరిపై మరొకరు అనుమానాలతో విడివిడిగా జీవిస్తున్నారు. మంగళవారం ఒక కేసు నిమిత్తం కోర్టులో హాజరు అయ్యేందుకు గుడివాడ కోర్టులో కలుసుకున్నారు. కోర్టులో హాజరయిన తర్వాత మృతుడు చిన్న తన భార్యను రైలుపేటలోని తన ఇంటికి తీసుకు వచ్చాడు. అనంతరం మాటా మాటా పెరిగి జ్యోతి తన వద్ద ఉన్న బ్లేడుతో భర్త చిన్న పీకను కోసి వేయడంతో చిన్న సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగపిల్లాడు ఉన్నారు. ఆడపిల్లలు ఉయ్యూరులోని ప్రభుత్వ హాస్టల్‌లో చదువుకుంటున్నారు. కుమార్డు మాత్రం హత్య చేసిన జ్యోతి వెంట ఉంటాడు. అనంతరం పోలీసులు హంతకురాలిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. చెడు వ్యసనాలకు బానిసలైన భార్య, భర్తలు జేబుదొంగలుగా మారి కుంటుబాన్ని, వదలి పిల్లలని వదలి జీవిస్తున్నారు. తండ్రి హతుడు కావడం, తల్లి జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండటంతో పిల్లల పరిస్థితి అయోమయంలో పడింది. ఈ మేరకు గుడివాడ 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నారు.

దాడి కేసులో నిందితులకు బెయిల్ మంజూరు

ప్రజాశక్తి-గన్నవరం : మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులకు మంగళవారం గన్నవరం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు కాసర్నేని రంగబాబు పై దాడి కేసులో నిందితులుగా పేర్కొంటూ ఓలుపల్లి మోహనరంగా, అనగాని రవి, రాము, సీమయ్య, మేచినేని బాబు, గుర్రం నాని, మరో ఇద్దరి ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన విషయం తెలిసిందే. నిందితులను నెల్లూరు జైలుకు తరలించారు. రెండు రోజులు కస్టడీలో కూడా ఉంచి విచారించిన విషయం తెలుసు. నిందితుల తరపున న్యాయవాది గన్నవరం కోర్టులో వాదించి బెయిల్ మంజూరు చేయాలని కోరారు. కేసు పరిశీలించిన న్యాయమూర్తి8 మంది నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కావూరి రామకృష్ణ (52) మోపిదేవిలో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. మోపిదేవిలో రోడ్డు ప్రమాదం జరగగా, స్థానికులు వెంటనే చల్లపల్లి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. రోడ్డుమీద నేలదెబ్బ గట్టిగా తగలటంతో మరణించినట్లు సమాచారం. రావివారిపాలెంలో రామకష్ణ ఇంటికి ఆయన భౌతిక కాయాన్ని తరలించారు. గత 15 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులుగా విధులు నిర్వహిస్తున్నారు. పార్టీ అభివద్ధికి ఎంతగానో కష్టపడి పనిచేసి, పార్టీ గెలుపు కు కషి చేశారు. రామకష్ణకు భార్య మాధవి కుమారుడు ఉన్నారు. మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్దన్‌రావు, మాజీ సిడిసి చైర్మన్ రావి నాగేశ్వరరావు టిడిపి రాష్ట్ర యువత కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి జెడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు రామకష్ణ మతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

డిఎస్‌సి ఉచిత శిక్షణకు దరఖాస్తులు

ప్రజాశక్తి - విజయవాడ : ఉచిత డిఎస్‌సి శిక్షణకు అర్హులైన మైనారిటీ విద్యార్థుల (ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు, పార్శీలు, జైనులు) నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఎస్‌కె.ఫర్జానా బేగం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. www.apcedmmwd.org వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు డైరెక్టర్, సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్, స్వాతి థియేటర్ ఎదురుగా, భవానీపురం, విజయవాడ-520012 (ఫోన్: 0866 - 2970567)లో సంప్రదించాలని సూచించారు.

ఆరబెట్టిన ధాన్యం పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తక్కెళ్ళపాడు, చిల్లకల్లు గ్రామాల్లో మంగళవారం వరి పొలాల్లో, ఆరబెట్టిన ధాన్యాన్ని వ్యవసాయ మరియు రెవిన్యూ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట సహాయ వ్యవసాయ సంచాలకులు సి భవాని మాట్లాడుతూ దాన్యం కొనుగోలు సంబంధించి తేమ 17శాతం కంటే అధికంగా ఉన్న రైతులు తమ ధాన్యాన్ని అమ్మదలిస్తే రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో, రైతుల నుండి అట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ మనోహర్, వ్యవసాయ అధికారులు, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

డిజిటల్ అక్షరాస్యత నైపుణ్యం పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నేటి యువత డిజిటల్ అక్షరాస్యత నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నగరంలోని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ జి.కృష్ణవేణి చెప్పారు. ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా మారుమూల పాఠశాలల్లోని విద్యార్థులలో డిజిటల్ భద్రత, శ్రేయస్సును ప్రోత్సహించడానికి కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని బాధ్యతాయుతంగా ఉపయోగించడంపై దృష్టి సారించాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇక సైబర్ సెక్యూరిటీ కింద హానికరమైన డౌన్‌లోడ్‌లను గుర్తించడం, నివారిం చడం, బలమైన పాస్‌వర్డ్‌లను సష్టించడం, ఫిషింగ్ స్కామ్‌లు, నకిలీ వెబ్‌సైట్‌లను గుర్తించడం వంటి అంశాలను క్షుణ్ణంగా వివరించారు.

విద్యుత్ సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలి


విద్యుత్ బిల్లులను పరిశీలిస్తున్న సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని మాట ఇచ్చిన కూటమి, నేడు మాట తప్పిందని, ప్రజలను వంచించి భారీగా ఛార్జీలను పెంచిందని 50వ డివిజన్ కార్పొరేటర్, సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు మండిపడ్డారు. పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం గొల్లపాలెంగట్టు కొండప్రాంతంలో బోయి సత్యబాబు పర్యటించి స్థానికుల విద్యుత్ బిల్లులను పరిశీలించారు. విద్యుత్ ఛార్జీల బిల్లులు చూసి షాక్‌కి గురవుతున్నామని, చలికాలం అయినా ఛార్జీల మోత మోగుతున్నాయని ప్రజలు ఆవేదన చెందారు. కె.శివకుమారి అనే మహిళ ఇంటికి 36 యూనిట్లకు రూ3.59 విద్యుత్ బిల్లు వచ్చిందని, అందులో రూ.284 పన్నుల రూపంలో వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలపై ప్రజలు గళం విప్పాలని, కేంద్ర, రాష్ట్ర పాలకులను నిలదీయాలని తెలిపారు. ఈ పర్యటనలో నగర కమిటీ సభ్యులు పి. రాజు పాల్గొన్నారు.

రూ. 23 లక్షలతో రోడ్డు, డ్రైన్లు నిర్మాణం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్‌లోని పితాని అప్పలస్వామి వారి వీధిలో సుమారు రూ.23 లక్షలతో జరుగుతున్న కొండపైకి వెళ్ళు రోడ్డు, డ్రైన్ల నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విఎంసి ఇంజనీరింగ్ అధికారులను మాట్లాడి స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు.

ధాన్యం తడవకుండా చూడాలి

ప్రజాశక్తి- నందిగామ : వర్షాలకు ధాన్యం తడవకుండా చూసుకోవాలని నందిగామ ఆర్‌డిఒ కె.బాలకృష్ణ పేర్కొన్నారు. జుజ్జూరు గ్రామంలో ధాన్యం అరపెట్టిన రైతులతో నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కె.బాలకృష్ణ మాట్లాడారు. వర్షాలకు ధాన్యం తడవకుండా చూసుకోవాలని కోరారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఎన్నికల విధులు నిర్వహించిన వారికి డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వాలి

కలెక్టర్‌కు యుటిఎఫ్ వినతి


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నూతనంగా విధులలో చేరిన జిల్లా కలెక్టర్ లక్ష్మీ శను యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినట్లు జిల్లా కార్యదర్శి సుందరయ్య తెలిపారు. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఉపాధ్యాయులుగా బాధ్యతాయుతంగా పనిచేయడంలో ఉపాధ్యాయ సంఘాల పరంగా సహకారం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బంది అందరికీ డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. గత మే 13న విజయవంతంగా సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో విధులు నిర్వహించిన ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఏ.పీ.వోలు, ఇతర పోలింగ్ అధికారులు ఇతర సిబ్బందికి వారు డ్యూటీ చేసిన 3 రోజులు కాలమునకు, ఏప్రిల్‌లో 13, 14 తేదీలలో శిక్షణకు హాజరైన రోజు, మేలో 4, 6 తేదీల్లో హాజరైన శిక్షణకు సంబంధించిన రోజులకు, కౌంటింగ్ డ్యూటీ కి సంబంధించి, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటెషన్ సెంటర్లో విధులు నిర్వహించిన మొదలగు అన్ని రకాల సేవలు వినియోగించున్న వారికి డ్యూటీ సర్టిఫికెట్ జిల్లాలోని అందరి ఆర్.ఓ ల ద్వారా ఆన్లైన్ లో ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, సుందరయ్య రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి..మనోహర్ కుమార్ జిల్లా సహాధ్యక్షుడు కృష్ణయ్య, జిల్లా సహాధ్యక్షురాలు పి.లీల జిల్లా కార్యదర్శులు డి.హరి ప్రసాద్, షేక్ ప్రైమర్ సాహెబ్, కె.మల్లికార్జున రెడ్డి, మండల నాయకులు ఎ.భరత్, ఎ.నరసింహారావు, రమేష్ పాల్గొన్నారు.

టెక్నాలజీ సాయంతో దొంగ పట్టివేత

ప్రజాశక్తి- నందిగామ : టెక్నాలజీ ఉపయోగించి వేలిముద్రల ఆధారంగా 48 గంటల్లో నందిగామ పోలీసులు దొంగని పట్టుకున్నారు.ఈనెల 30వ తారీకు రుద్రవరం గ్రామంలో పట్టపగలే ఇంటి తాళం పగలగొట్టి బంగారం డబ్బు దొంగ దోచుకెళ్లారు. దొంగతనం జరిగిందని ఫిర్యాదు అందిన వెంటనే ఏసీపీ తిలక్ ఆదేశాల మేరకు సిఐవైవి ఎల్ నాయుడు స్పెషల్ టీం ఏర్పాటు చేసి 48 గంటల్లో దొంగను పట్టుకొని బంగారం నగదు స్వాధీనం చేసుకున్నారు. ఏసిపి ఏబీజీ తిలక్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 30వ తారీకు రుద్రవరం గ్రామంలో దొంగతనం జరిగిందని నవంబర్ 30న మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో నందిగామ రుద్రవరం గ్రామానికి చెందిన పసుపులేటి లక్ష్మి నందిగామ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తను ఇంటిలో లేని సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి వేసిన తాళం పగుల కొట్టి ఇంటిలోకి ప్రవేశించి, ఇనుప బీరువా ను పగుల కొట్టి దానిలో లాకర్ లో ఉన్న కొంత డబ్బులను, బంగారపు వస్తువులను తీసుకెళ్లాడని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వేలిముద్రల ఆధారంగా దొంగను పట్టుకున్నామని ఇతను గతంలో కూడా కొన్ని దొంగతనాలు చేశాడని తెలిపారు. దొంగతనం చేసిన వ్యక్తి చింతల గోపాలరావు, తండ్రి లేటు కృష్ణ అని తెలిపారు. సుమారు 16 గ్రాములు, 2 గ్రాములు ఉంగరాలు, 38,500 నగదును సిజ్ చేయడం చేసామని ఏసిపి తెలిపారు.

టాల్కమ్ పౌడర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పురాతన సువాసన, వ్యక్తిగత సంరక్షణ బ్రాండ్ యార్డ్లీ, ఇప్పుడు తన సిగ్నేచర్ పెర్ఫ్యూమ్డ్ బ్యూటీ టాల్క్ పౌడర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని సంస్థ ఇన్చార్జి కె.జయరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సొగసైన, సమకాలీన డిజైన్‌తో, ఈ కలెక్షన్ నేటి ఆధునిక, ముందంజలో ఉన్న మహిళలను ఆకర్షించేలా రూపొందించరని అన్నారు. కాలాతీతంగా యార్డ్లీ సొగసును, నాణ్యతను కొనసాగిస్తుందన్నారు. దక్షిణ భారత సినిమాల్లో తన ముగ్ధతతో గుర్తింపు దక్కించుకున్న కళ్యాణి ప్రియదర్శన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారని చెప్పారు.

గుర్తుతెలియని ఫోన్లతో జాగ్రత్త

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: గుర్తు తెలియని వ్యక్తులు ఒక కొత్త నెంబర్ నుంచి రాత్రి సమయంలో ఫోన్ చేసి విసిగించడంతో ఓ మహిళ 100 ద్వారా ఫిర్యాదు చేసినట్లు చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్ తెలిపారు. ఒక నెంబర్ నుంచి మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన ఒక గృహిణికి ఈ నెల 2వ తేదీ రాత్రి పూట 918423958177 నెంబర్ నుండి ఎవ్వరో గుర్తు తెలియని వారు ఫోన్ చేశారని విసిగిపోయిన ఆ గహిణి ఉదయాన్నే 100 కాల్ ద్వారా ఫిర్యాదు చేశారని తెలిపారు. చిల్లకలు పోలీసు స్టేషన్‌కి 100 కాల్ సెంటర్ వారు విషయం తెలియజేశారని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గుర్తు తెలియని కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు మోసపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని హెచ్చరించారు.

బియ్యం వాహనాలపై జగన్ స్టిక్కర్లు తొలగించండి



ప్రజాశక్తి - జి.కొండూరు : పేద ప్రజలకు బియ్యం పంపిణీ చేసే రేషన్ వాహనాలపై జగన్ స్టిక్కర్లు చిహ్నాలు తొలగించాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా అధికారులు మాత్రం ఇంకా వైసిపి అధికారంలో ఉందనే భావిస్తున్నారని కూటమి నేతలు మండిపడ్డారు. ఇంకా పల్లెల్లో పేద ప్రజలకు ఇచ్చే రేషన్ వాహనాలపై గత ప్రభుత్వ చిహ్నాలు, జగన్ ఫోటోతో కూడిన స్టిక్కర్‌లు తొలగించకపోవడం దీనికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఏఎంసీ చైర్మన్ టిడిపి సీనియర్ నేత ఉయ్యూరు నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు వెంకయ్య, లంక రామకృష్ణ పాల్గొన్నారు.

మత్తుపదార్థాల నివారణపై అవగాహన

విజయవాడ : నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో విజయవాడ దేవినగర్, మధురానగర్‌లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఆశా, ఆరోగ్యకార్యకర్తలకు మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ సామజిక బాధ్యతతో మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించాలన్నారు. మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలైన వారిని ముందుగా గుర్తించి, సరైన అవగాహన, కౌన్సెలింగ్, డి అడిక్షన్ సెంటర్లకు పంపించాలని ప్రతి ఒక్కరూ తమ వంతు సామజిక బాధ్యతగా తీసుకుంటే మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించవచ్చని అన్నారు. సోషల్ మీడియా దుర్వినియోగం అవుతుందని, సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లకు బానిసలుగా మారిన యువత ఎక్కువ శాతం ఉన్నారని అన్నారు. అనంతరం నీతోడు మానసిక వికాసకేంద్రం జోనల్ కోఆర్డినేటర్ ఎస్‌కె.నజ్మ హెబ్ తుల్లా మాట్లాడారు. మానసిక సమస్యల పరిష్కారానికి నూజివీడు మండలం పోలసానపల్లిలో ఏర్పాటు చేసిన 'బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని' ఉచితంగా సంప్రదించవచ్చని సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490492020 అని అన్నారు. అనంతరం మధురానగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినీత, దేవినగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ సెలిస్టయల్ మాట్లాడుతూ సోషల్ మీడియా, మాదకద్రవ్య వ్యసనాన్ని అధిగమించడానికి డాక్టర్లు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహాయక బృందాలు లేదా వ్యవస్థీకృత చికిత్స సహాయం అవసరం అవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో దేవినగర్, మధురానగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సూపర్ వైజర్స్ రాధా, ఆశా, ఆరోగ్యకార్యకర్తలు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది

అక్రమ రేషన్ పట్టివేత

ప్రజాశక్తి - జి.కొండూరు : మండలంలోని చెవుటూరు గ్రామంలో ఓ ఇంటి ఆవరణలో అక్రమంగా నిల్వ ఉన్న ఎనిమిదిన్నర టన్నుల రేషన్ బియ్యాన్ని పోలీసులు గుర్తించారు. సదరు వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పేదలకు ఇవ్వాల్సిన రేషన్ బియ్యం అక్రమంగా ఓ ప్రదేశంలో నిల్వ ఉంచారన్న సమాచారంతో జి.కొండూరు ఎస్ఐ సతీష్ తన సిబ్బందితో దాడి చేసి అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

ఇసుక లారీ స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వత్సవాయి మండలం చిట్యాల, లింగాల ఇసుక ర్యాంపుల నుండి ముక్త్యాల గ్రామం మీదుగా తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ముక్త్యాల గ్రామంలో చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీ చేసి టిఎస్29 టిఎ 0789 లారీని అదుపులోకి తీసుకోని చిల్లకల్లు ఎస్.ఐ సూర్య శ్రీనివాస్‌కు సమాచారం అందించారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో మంగళవారం ఏనుగు గట్టు వాగు వద్ద ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ జి.రాజు తెలిపారు. వారి వద్ద నుండి 3వేలు నగదు, ఐదు సెల్ ఫోన్లు, మూడు మోటార్ సైకిళ్ళు, సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రేషన్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట గ్రామంలోని ఆకుల శ్రీనివాసరావు రేషన్ డీలర్ షాపు నెం 1 తనిఖీ చేయగా 69 క్వింటాళ్లు, పలగాని నాగమణి రేషన్ డీలర్ షాప్ నెం 2లో 9.40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. సదరు రేషన్ డీలర్లపై 6 (ఎ) కేసు నమోదు చేసి స్టాక్‌ను సీజ్ చేసి భద్రత నిమిత్తం పెండెం మల్లిఖార్జున రావు, రేషన్ డీలర్‌కు అప్పగించినట్లు పీడీఎస్ టిటి బి.శివ నాగరాజు తెలిపారు. విస్సన్నపేట విఆర్ఒ డి.పవన్ కుమార్ పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత సమాజం నిర్మించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు గ్రామంలో మండల సెర్ప్ ఆధ్వర్యంలో బాల్య వివాహలు నిర్మూలనపై మంగళవారం సెర్ప్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి నితిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితిన్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించాలని, బాల్య వివాహాలు లేని సమాజాన్ని అందరూ సంఘటితంగా నిర్మించాలన్నారు. బాల్య వివాహాలను అరి కట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకు న్నందుకు అధికారులు సంఘ టితంగా కషి చేయాలి అన్నారు. ఈ కార్యక్ర మంలో సిడిపిఒ భార్గవి ఏటీఎం వెంకటేశ్వర రావు, మండల సమైక్య అధ్యక్షురాలు గద్దె రాజ్యలక్ష్మి, ఇఒఎలు పాల్గొన్నారు.



ధాన్యం కొనేవారేరీ...?

● వారం రోజుల నుంచి రోడ్ల మీద గింజలు ● వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతుల ఆందోళన



ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలంలో 1262 రకం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తుఫాను నేపథ్యంలో రైతులు ధాన్యం అమ్మకంలో ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఒకపక్క ప్రభుత్వం అధికారులకు సూచిస్తున్నప్పటికీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరు ఘంటసాల మండలంలో రైతులను కలవరపెడుతుంది. బహిరంగ మార్కెట్లో సన్న బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్న ఘంటసాల మండలంలో రైతులు పండించిన 1262 రకం ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కూడా తీసుకోకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. గత వారం రోజుల నుంచి రోడ్లపైనే ధాన్యాన్ని ఉంచి వర్షానికి తడవకుండా కాపాడు కునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. కొనే దిక్కు లేక మిల్లర్ల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతూ గోను సంచుల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. నాయకులు అధికారులకు సమీక్షలు నిర్వహించి ఆదేశాలు ఇస్తున్నప్ప టికీ ఏ విధమైన మార్పులు కనబడడం లేదని రైతులు వాపోతున్నారు.

ఎనిమిది రోజులు అయినా రోడ్డుపైనే ధాన్యం
-రైతు కాట్రగడ్డ శ్రీనివాస చక్రవర్తి, తెలుగురావుపాలెం

8 ఎకరాల్లో 1262 రకాన్ని సాగు చేసి వాతావరణ పరిస్థితులు నేపథ్యంలో మిషన్ కోతతో కోసి ధాన్యాన్ని ఆరబెడుతున్నప్పటికీ వాతావరణ పరిస్థితులతో ఇబ్బందులు చాలా పడుతున్నాం. 1262 రకాన్ని కొనుగోలు చేయడానికి మిల్లర్ నిరాకరించడంతో ఏమి చేయాలో పాలు పోవడం లేదు. గత మంగళవారం కోత కోసినప్పటికీ నేటికి ఎనిమిది రోజులు అయినప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారు. గోనె సంచల గురించి గానీ, కొనుగోలు ప్రక్రియ గురించి గానీ అధికారులు స్పందించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి అని కోరుతున్నాను.

ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలి
- రైతు సంఘం రైతు నాయకులు వాకా రామచంద్ర రావు



అమ్మపోతే అడవి కొనపోతే కొరివిగా వుంది రైతుల పట్ల ఏపీ ప్రభుత్వ విధానం. సన్నబియ్యం మార్కెట్ లో 25 కేజీల బ్యాగ్ 1800 అమ్ము తున్నారు. కొనేవారికి చుక్కలు చూపిస్తున్నారు. కానీ రైతుల సన్న బియ్యం ధాన్యాన్ని కొనే నాధుడు లేకపోవటం దురదష్టం. తెలంగాణాలో సన్నబియ్యం రైతుకు క్వింటాకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.500లు బోనస్‌యిస్తుంటే, బోనస్ సంగతి దేవుడెరుగు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకైనా 1262 దాన్యాన్ని యుద్ధప్రతిపదికన కొనుగోలు చేయాలి.

జాతీయ స్థాయి పోటీలకు గన్నవరం విద్యార్థులు ఎంపిక



ప్రజాశక్తి-గన్నవరం : జాతీయ స్థాయి సీనియర్ ఆట్యా పాట్యా ఛాంపియన్ షిప్ పోటీలకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు రాలు పి. ఉమా దేవి మంగళవారం పత్రికలకు తెలిపారు. ఈ నెల 30 తేదీ భీమవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఆట్యా పాట్యా పోటీలలో కష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల లో 9 వ తరగతి విద్య నభ్యశిస్తున్న పి. మల్లిఖార్జునరావు, జి. నాగ బాలాజీ లు చక్కటి నైపుణ్యం ప్రదర్శించి జట్టు తతీయ స్థానం సాధించాడానికి కషి చేసినట్లు ఆమె తెలిపారు. ప్రతిభ కనబరచిన మల్లిఖార్జునరావు, నాగ బాలాజీలను సెలక్షన్ కమిటీ రాష్ట్ర జట్టు కు ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. జనవరి 2 నుండి 5 వ తేదీ వరకు మహారాష్ట్ర రాష్ట్రం షేగల్ లో జరుగబోయే జాతీయ స్థాయి సీనియర్ ఆట్యా పాట్యా పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున మల్లిఖార్జున రావు, నాగ బాలాజీలు ప్రాతినిధ్యం వహిస్తారని ఉమాదేవి తెలిపారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులను వారికి ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన వ్యాయామ విద్య సహాయకులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్ లను ఉమా దేవి తో పాటు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

పిహెచ్‌సిలో రికార్డుల పరిశీలన



ప్రజాశక్తి-పెడన : హాజరుపట్టి, మూమెంట్ రిజిస్టర్ పుస్తకాలలో ఎప్పటికప్పుడు పూర్తి వివరాలు పొందు పరచాలని డిఎంహెచ్ఓ గీతాబాయి సూచి ంచారు. మంగళవారం పట్టణ పరిధిలోని ప్రాథమిక హెల్త్ సెంటర్ అలాగే మండల పరిధిలోని కాకర్లమూడి సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ఆశ డే సక్రమంగా నిర్వహిస్తున్నారా..? విధులకు అందరూ సమయానికి హాజరవుతున్నారా అని రికార్డులు పరిశీలన చేశారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రకారం ఎవరు ఏ ఏ గ్రామానికి వైద్యులు వెళుతున్నది లేనిది రిజిస్టర్ పుస్తకాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం సిబ్బందికి పలు రకాల సూచనలు చేశారు. కాన్పులు తక్కువగా ఉంటున్నాయని ఆ సంఖ్య పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెడన పట్టణ పీహెచ్సీ వైద్యుల మీనాక్షి దేవి ఎంపీఈవో సుధాకర్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



కొనసాగుతున్న కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక అయోధ్య అపార్ట్మెంట్ వద్ద పెండింగ్ వేతనాల కోసం కార్మికులు చేపట్టిన ఆందోళన మంగళవారం కొనసాగింది. సిఐటియు నాయకులు బడుగు మరియదాసు, శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. కార్మికులకు ఇవ్వవలసిన పెండింగ్ వేతనాలు ఇవ్వడానికి ప్రభుత్వం రంగంలోకి దిగి చర్యలు తీసుకోవాలని కోరారు.కోట్ల రూపాయలు బకాయిలు ఉండటం వల్ల కార్మికులు, మేస్త్రీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. పోలీస్ అధికారులు కూడా దీనిపై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు,మిరప నాగేశ్వరరావు, బెజవాడ తాతబ్బాయి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

ప్రజాశక్తి-పమిడిముక్కల : గ్రామసభల్లో జాతీయ ఉపాధి హామీ పనులను గుర్తించామని పమిడిముక్కల మండల ఉపాధి హామీ పనుల ఏపీడిఓ రెడ్డి అన్నారు. మంగళవారం పమిడిముక్కల మండలంలోని ఎండిఒ కార్యాలయంలో ఉపాధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంటాడ, తాడికొండ, లంకపల్లి, కష్ణాపురం గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పనులను గుర్తించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ చెరువులను ఉపాధి పనులతో పూడికతీత తీయడానికి గ్రామ సభలు నిర్వహించి తీర్మానం చేసి పంపాలని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి పనులు అమలను పగడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలని ఆశాల ధర్నా

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఆశ వర్కర్లకు కనీస వేతనం 26 వేలు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ మంగళవారం మండలంలోని కవుతరం పిహెచ్‌సి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్సీ నాయకురాలు సీహెచ్.లక్ష్మీ మాట్లాడుతూ 62 సంవత్సరా లకు సర్వీస్ పెంచాలని, ఏఎన్ఎమ్ చదుకొన్నవారికి నర్సులు గా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరో నాయకురాలు ఇందిర మాట్లాడుతూ 10 లక్షలు హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని,రిటైర్ మెంట్ బెనిఫిట్స్, పింఛను ,డ్యూటీ లో చనిపోయిన వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలని ,డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.



స్వర్ణలత, బి. వరలక్ష్మి, సిహెచ్, జి దివ్య, ఎస్ మేరీ, వై జ్యోత్స్న, కే వాణి, టీ ప్రమీల రాణి, డి పెద్దింట్లమ్మ, ఇందిరా, మౌనిక, సుబ్బమ్మ, దేవి పాల్గొన్నారు.



రావి, యలవర్తిలకు సత్కారం

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు, సంయుక్త కార్యదర్శి యలవర్తి శ్రీనివాసరావు, కిలారావు రంగప్రసాద్‌లను ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం దుశ్శాలువా, పూల దండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుట్టి రామచంద్రశేఖర్, ఉపాధ్యక్షులు కె.సాంబశివరావు, జిల్లా నాయకులు నిమ్మగడ్డ శివశంకర్, కె.వి రామకష్ణ, డివిజన్ అధ్యక్షులు అర్జా ప్రసాద్, కార్యదర్శి లింగమనేని జగదీష్, అర్జా వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని పురిటిగడ్డ చెందిన ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంధ సేవాసంస్థ డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్ రూ.40వేల విలువైన కంప్యూటర్ ను స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాల యానికి సోమవారం బహుకరించారు అంద చేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు,, ఐడబ్ల్యు రామ్మోహనరావు, చల్లపల్లి ఉప సర్పంచ్ మమ్మనేని రాజకుమార్ ఉన్నారు. బహుమతి అందు కున్న సిఐ ఈశ్వరరావు మాట్లాడుతూ ఐవీఎం ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆపన్నహస్తాన్ని అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డైరెక్టర్ వేములపల్లి సురేష్ ప్రభుత్వ కార్యాలయాలకు సైతం తన వంతుగా సహకారాన్ని అందించటం అభినందనీయమన్నారు .

గొట్టిపాటి బ్రహ్మయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఘంటసాల : స్వాతంత్రం కోసం అనేక సార్లు జైలుకు వెళ్లిన పోరాట యోధుడు గొట్టిపాటి బ్రహ్మయ్య అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం ఘంటసాల కేడీసీసీ బ్యాంక్ ఆవరణలో రైతు పెద్ద, కళా ప్రపూర్ణ, పద్మభూషణ్ అవార్డు గ్రహీత, ఏపీ శాసనమండలి మాజీ చైర్మన్ ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు దివంగత గొట్టిపాటి బ్రహ్మయ్య జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రహ్మయ్య విగ్రహానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకష్ణ, టిడిపి నాయకులు బండి పరాత్పరరావు, పరిసె చలపతి, మిక్కిలినేని మధు, తుమ్మల నందేశ్వరరావు, దోనేపూడి బుజ్జి, రిటైర్డ్ ఉపాధ్యాయులు వేమూరి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గొట్టిపాటి బ్రహ్మయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యోగ సంఘ నాయకులు

హైకోర్టు తీర్పు హర్షణీయం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కె.ఆర్. సూర్యనారాయణను వెంటనే విధులలోకి తీసుకోవాలని హైకోర్టు ఆదేశించడం హర్షణీయమని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు పి.రాము, కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. మచిలీపట్నంలో వారు మాట్లాడుతూ ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది అనడానికి తార్కాణంగా, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటంలో భవిష్యత్తు తరాలకు దిక్సూచిగా ఈ కేసు నిలుస్తుందన్నారు. పి ప్రసాద్, రామారావు, హుస్సేన్ , శ్రీనివాసరావు సురేష్ , కోటేశ్వ రావు , లోకేష్ రావు , రమేష్ , సలీం , పవన్ , పరమేశ్వరరావు తదితరులు హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

నీటి సంఘాల ఎన్నికలు సజావుగా సాగాలి

ప్రజాశక్తి - తిరువూరు : త్వరలో నిర్వహించనున్న నీటి సంఘాల ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకులు తిరువూరు ఆర్‌టిఒ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. తిరువూరు నియోజకవర్గ పరిధిలో నీటి సంఘాల ఎన్నికల ఓటరు జాబితాలో ఒకే పేరు రెండు, మూడు సార్లు ఉన్నందున అనేక అనుమానాలకు తావిస్తోందని, కనీసం ప్రతిపక్ష పార్టీలకు ఓటరు జాబితాలు కూడా ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటికీ అన్ని రాజకీయ పార్టీలతో సంప్రదించకుండా అధికార పార్టీ నాయకులు ఇచ్చిన సలహాలు సూచన మాత్రమే పాటిస్తున్నారని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా తప్పులు తడకలుగా ఉందని, ఓటర్ లిస్టులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒకు విజ్ఞప్తి చేశారు. లక్ష్మీపురం సొసైటీ మాజీ చైర్మన్ తాళ్లూరి నవీన్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు మోదుగు ప్రసాద్, పసుపులేటి శేఖర్‌బాబు, మూడు దుర్గారావు, పవన్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి లక్ష్మీదాస్ పాల్గొన్నారు.

సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి - విస్సన్నపేట : నీటి పారుదల సంఘం ఎన్నికల సందర్భంగా సిబ్బందికి స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల తహశీల్దార్ లక్ష్మీ కళ్యాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ చిన్న రాట్నాలు నీటిపారుదల సంఘం ఎన్నికల గురించి మాట్లాడారు. సిబ్బందికి సంబంధిత ఎన్నికల ప్రక్రియపై తగు సూచనలు సలహాలు చేశారు. తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డికి ప్రజానాట్యమండలి సంతాపం

ప్రజాశక్తి - తిరువూరు : ప్రజానాట్యమండలి రాష్ట్ర సీనియర్ నాయకులు గాదే సుబ్బారెడ్డి మృతికి ప్రజానాట్య మండలి తిరువూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తిరువూరు సుందరయ్య కాలనీలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంతాప సభ సోమవారం రాత్రి జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళు లర్పించారు. ప్రజానాట్యమండలి విస్తరణకు, సిపిఎం అభివృద్ధికి సుబ్బారెడ్డి చేసిన కృషిని ప్రజానాట్య మండలి నాయకులు పంతంగి తులసీరాణి, సాంబారు వెంకటేశ్వర్లు, కె.వి.రత్నం కొనియాడా రు. ఈకార్యక్రమంలో ప్రజానాట్య మండలి సభ్యులు ఎం.నాగ మణి, ఎం.లక్ష్మి, ఎల్.రాణి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : లయన్స్ క్లబ్ ఆఫ్ వి.ఆర్.కె నగర మహిళా సభ్యులు చేసిన సేవలను లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి అభినందించారు. మంగళవారం కొండపల్లిలో నిర్వహించిన గవర్నర్స్ యాన్యువల్ అఫీషియల్ విసిట్ కార్యక్రమంలో పాల్గొన్న గద్దె శేషగిరి మాట్లాడుతూ మహిళా క్లబ్ సభ్యులు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను అభినందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విఆర్‌కె నగర్ ప్రెసిడెంట్ గుంటుపల్లి రాజేశ్వరి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు, కంటి ఆపరేషన్లు, నిత్యావసర సరుకుల పంపిణీ, అనేక రకాల శిక్షణా తరగతులు, కుట్టు శిక్షణా తరగతులు, వరద బాధితుల సహాయార్థం చేసిన సేవలు వంటి పలు కార్యక్రమాలను స్వయంగా పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సేవా కార్యక్రమంలో భాగంగా లయన్ దేవినేని రీనా రాయ్, లయన్ దేవినేని త్యాష నాగార్జున వారి కుటుంబ సభ్యుల పేర్లు మీదుగా 100 మంది వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమమైన వృద్ధదేవోభవ కార్యక్రమంలో వారి సహాయ సహకారాలతో అందజేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. గవర్నర్ దంపతులను మహిళా క్లబ్ సభ్యులు సన్మానించారు. క్లబ్ సీనియర్ సభ్యులైన ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ దేవినేని జోనికుమారిని కూడా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ దేవినేని కిషోర్ కుమార్, ఆర్‌సి బండి జ్యోతి, జెడ్‌సి గట్టి లక్ష్మి వివిధ క్లబ్బుల సభ్యులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ధర్నా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ట్రూ ఆఫ్ ఛార్జీల పేరుతో ప్రభుత్వం తీసుకున్న విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని వైసిపి ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. చిల్లకల్లులోని 220 కెవి, 33/11 కెవి సబ్ స్టేషన్ల వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరావు కోరారు.

కత్తెర పురుగు నివారణపై శిక్షణ



ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని మక్కపేట గ్రామంలో డాక్టర్ కె.ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రం వారు మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.అచ్యుతరాజు, సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ కత్తెర పురుగు పంట అన్ని దశల్లో ఆశిస్తుంది కనుక తప్పనిసరిగా లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గుడ్ల సముదాయం గమనిస్తే వేప నూనెను లీటరు నీటికి 1 మి.లీ. పిచికారి చేసుకోవాలని సూచించారు. మందులను పిచికారి చేసేటప్పుడు మొవ్వ తడిసేలా పిచికారి చేయాలన్నారు. ఈ పురుగు నివారణ కొరకు ఎమమెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా.. లేదా స్పైనో సాడ్ 0.3 మి. లీ. లేదా నోవా లురాన్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ పురుగు ఉధృతి అధికమైతే 10 కేజీల తవుడు 2 కేజీల బెల్లం 2 లీటర్ల నీరు కలిపి ఒకరోజు పులియబెట్టి 100 గ్రాములు థయోడీకార్బ్ కలిపి విషపు ఎర తయారు చేసి మొవ్వలో వేస్తే సమర్థవంతంగా నివారించొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లెల గాంధీ, విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్.ఐ. వెంకట రెడ్డి, ఎం.పి.టి.సి.కొండబోలు నాగేశ్వరరావు, యంగ్ ప్రొఫెషనల్ జి.శోభిత, వై.సాయి గోపి, వి.హెచ్‌ఎ దివ్య పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : బి.అర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ తిరువూరు గురుకుల విద్యాలయాల సంస్థ విద్యార్థులు ఆటల పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచటం అభినందనీయమని ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి పతకాలు సాధించి పాఠశాలకు మించి కీర్తి ప్రతిష్టలు తీసుకొస్తున్నారని ప్రిన్సిపాల్ కోటిరెడ్డి అన్నారు. ఇటీవల ఏలూరు జిల్లా పెదవేగి గురుకుల పాఠశాలలో మూడురోజులు పాటు జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అథ్లెటిక్ రాష్ట్ర స్థాయి జూనియర్ విభాగంలోని 400, 200 మీటర్ల పరుగు పందెం లో విభాగంలో బంగారు పతకాలు, 800 మీటర్ల పరుగు పందెం విభాగంలో రజత పతకం సాధిం చారు. ఈ పోటీలకు ముందు గత నెలలో కృష్ణా రావుపాలెం గురుకుల పాఠశాలలో జోనల్ స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో విద్యార్థులు జి.లోకేష్ జూనియర్ విభాగం పరుగుపందెంలో మూడు బంగారు పతకాలు సాధించాడు.



ప్రతిభ చూపిన విద్యార్థులతో ఎంఎల్‌ఎ కొలికపూడి

ఇదే విద్యార్థి పెదవేగిలో రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో ఒక బంగారు, రెండు రజతాలు సాధించాడు. జోనల్ స్థాయి షాట్ పుట్ పోటీల్లో ఏ.విష్ణుమూర్తి బంగారు పతకం, షాట్ పుట్ డి.టైటాస్ నిరీక్షన్, పి. నాగ చైతన్యలు రజతం పత కాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే, ప్రిన్సిపాల్, పిఇటిలు జి.శశిభార్గవ్, ఎస్.రాధాకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

పలుచోట్ల అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

పలుచోట్ల అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వికలాంగ విద్యార్థులను ప్రోత్సహిస్తూ పలు కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులం దజేశారు. ప్రముఖులు వికలాంగ విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : అంతర్జాతీయ వికలాంగుల రచదినోత్సవం సందర్భంగా మంగళవారం జగ్గయ్యపేట నియోజకవర్గం వికలాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పట్టణంలోని లయన్స్ క్లబ్ సమావేశ మందిరంలో స్వయం శక్తి వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి సంఘం, గాయత్రి మహిళా యోగ సంఘం అధ్వర్యంలో నిర్వహించారు. **జి.కొండూరు :** జి.కొండూరులోని మానవ విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ బి.వి.రామకృష్ణ నాయక్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జి.కొండూరులోని మానవ వనరుల కేంద్రంలో పలు శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు వారి ఆరోగ్యం మెరుగుపరుచు కోవడానికి ఫిజియోథెరపీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విశ్వ జ్యోతి మానవసేవే మాధవసేవ మదర్ తెరిసా ట్రస్ట్ చైర్మన్ లీల్లిమ్మ సందిపాము వికలాంగులకు ప్రత్యేకంగా వారికి అన్నదానం చేశారు. **వత్సవాయి :** జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులు పాటు క్రీడా పోటీల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రాయింగ్, వకత్వ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వికలాంగ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగుల మేర అద్దంకి సుధాకర్ శ్రీనివాసరావు గురు లక్ష్మి ఎంఐఎస్ అక్బర్ బాషా ఫిజియోథెరపీ డాక్టర్ సందీప్ కుమార్ పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** ఎంపిపి మెయిన్ స్కూల్ ఆవరణంలో మండల భవిత కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం ధర్మశిల, ఎంపిపి మెయిన్ స్కూల్ హెచ్‌ఎం శ్రీనీవాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం ధర్మశీల మాట్లాడుతూ వికలాంగులైన చిన్నారులకు ఉన్న అవకాశాల గురించి భవిత కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమాలు గురించి తల్లిదండ్రులకు వివరించి చెప్పారు. **జగ్గయ్యపేట :** వికలాంగుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ నియమ నిబంధనలను మరింత సరళతరం చేయాల్సిన అవసరం ఉందని వాణి ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పట్టణంలో సీతారామపురం ఎంపిపి స్కూల్‌లో గల భవిత కేంద్రం వికలాంగులతో జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అతిథులుగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఇటీవలే నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. **వన్‌టౌన్ :** వైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో వికలాంగులు ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మండల విద్యాశాఖ అధికారి బి.సోమశేఖర్ నాయక్ అన్నారు. కొత్తపేటలోని దళవాయి సుబ్బరామయ్య ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న భవిత సెంటర్‌లో నిర్వహించారు. **మైలవరం :** మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో స్థానిక భవిత సెంటర్‌లో నిర్వహించారు. వికలాంగులకు ఆటలు, పాటలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. దాతల సహకారంతో భోజనం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మైలవరం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎం.శైలజ మాట్లాడారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట స్థానిక మండల ప్రాథమిక పాఠశాల (మెయిన్) ప్రాంగణంలో ఉన్న భవిత సెంటర్‌లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన వికలాంగ విద్యార్థులకు జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా పరుగు పందెం, చిత్ర లేఖనం, డ్యాన్స్ వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.వరలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందే ప్రతి అవకాశాన్ని అంది పుచుకోవాలని, తల్లితండ్రులు వారి పిల్లలు వికలాంగులుగా ఉన్నారని బాధపడకూడదని వారిలో ఉన్న నైపుణ్యాన్ని తెలుసుకొని ప్రోత్సహించాలని ప్రపంచంలోనే ఎంతోమంది చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగారని సివిల్ సర్వీసెస్, వివిధ రంగాల్లో రాణించారని అన్నారు. ప్రత్యేక ఉపాధ్యాయులు లజపతిరావు మాట్లాడారు.

వినియోగదారులపై భారం మోపొద్దు

ప్రజాశక్తి - తిరువూరు : విద్యుత్ వినియోగదారులపై ట్రూ అప్ ఛార్జీల పేరుతో అదనపు బాదుడుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం గర్హనీయమని తిరువూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి విమర్శించారు. మంగళవారం వైసిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇంధన ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, అదనపు ఛార్జీల పేరుతో వినియోగదారుల నుంచి అధికమొత్తంలో వసూలు చేస్తున్న టిడిపి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకసారి గుర్తు చేసుకోవాలని సూచిం చారు. ఎస్సీ, ఎస్టీలకు గతంలో ఇచ్చిన ఉచిత కరెంటుకు కూడా బిల్లులు జారీచేయాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - తిరువూరు : ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించటానికి కృషి చేస్తానని ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. మన ఊరు – తిరువూరు కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ మంగళవారం రాజుపేటలో నిర్వహించి ఇంటికెళ్ళి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను నోట్ చేసుకున్న ఎంఎల్‌ఎ వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తానని చెప్పారు. ఇదీ ప్రజా ప్రభుత్వమని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాజస్థాన్ సెంటర్లో అద్దె తోపుడు బండిపై పూల వ్యాపారం చేసుకుంటున్న నాగమణికి నాలుగు చక్రాల తోపుడు బండి కొనుక్కునేందుకు రూ.15వేలు ఆర్థిక సాయం చేశారు.

కుల గణన జాబితాను ఒకేసారి విడుదల చేయాలి

ప్రజాశక్తి జగ్గయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వం కుల గణన గత ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా చేపట్టిన విషయం అందరికీ తెలిసినదే నేడు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటగిరీల వారీగా రెండు, మూడు విడతల్లో విడుదల చేసే విషయంపై రాష్ట్ర ప్రభుత్వం మొదట ఎస్సీ, ఎస్టి, బిసి కులాల జాబితాలను రెండు, మూడు విడతలుగా ప్రకటించాలనే నిర్ణయాన్ని మానుకోవాలని ఒకే విడత జాబితాను విడుదల చేసి ప్రజాభిప్రాయ సేకరణ కోసం గ్రామసభలు నిర్వహించాలని మాజీ ఎంపీపీ, ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్సీపి చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ప్రకటన విడుదల చేశారు.

విఒఎల తొలగింపు దుర్మార్గం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాష్ట్ర వ్యాపితంగా సుమారుగా 6 వేల మంది విఒఎలను తొలగించటం దుర్మార్గమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ తెలిపారు. ఈ తొలగింపు చర్యను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని, వారికి అండగా కాంగ్రెస్ ఉంటుందని తెలియజేశారు. పిసిసి అధ్యక్షురాలు వైస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం మంగళవారం విజయ వాడ ఎన్టీఆర్ పరిపాలన భవనంలో సెర్ప్ (రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ) సిఇఒ వీరపాం డియన్‌ను వారి కార్యాలయంలో కలిసి జిల్లాలో విఒఎ (గ్రామ సంఘ సహాయకు రాలు) లు కలసి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. దీనిపై సెర్ప్ సిఇఒ వీరపాండియన్ కలవగా ఆయన స్పందిస్తూ సంబంధిత డైరెక్టర్‌కు ఆ ఆర్డర్ కాపీలు ఇచ్చి, ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తామ ని చెప్పారన్నారు. ఇప్పటికైనా తొలగించిన విఒఎలను విధుల్లోకి తీసుకో వాలని కాంగ్రెస్ ద్వారా డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పి.పోతురాజు ఏసుదాస్, అక్కల ప్రసాద్, విఒఎలున్నారు.

పలుచోట్ల అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-ఉయ్యూరు : స్థానిక భవిత సెంటర్లో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వికలాంగ బాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. మండల విద్యాశాఖ అధికారి బి.సుధారాణి, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధి సూర్యకుమారి పాల్గొని పోటీల్లో విజేతలకు బహుమతులు అం దచేశారు. ఇన్నర్వోల్ క్లబ్ మాజీ సెక్రటరీ విష్ణుప్రియ ఆద్వర్యంలో రూ. 10వేలతో భోజనం, పండ్లు, పలహారాలు సమకూర్చారు. జడ్పీస్కూల్ హెచ్ఎం కె. జోత్స్నాదేవి, భవిత సెంటర్ ఉపాధ్యాయురాలు గీత, ఇన్నర్వోల్ క్లబ్ సభ్యురాలు, ఉప్పాల పద్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డ లోని భవిత సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ-2 అన్నపరెడ్డి పిచ్చయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి ఎన్ వి గోపాల్, సెక్టోరియల్ అధికారి ఏ ఎం ఓ శ్యామల ,ఐడిఎస్ఎస్ సుబ్బారావు పాల్గొని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఐఈఆర్పిలు నాగదుర్గ, నాగమణి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : భవిత కేంద్రాలను ఉపయోగించుకొని పిల్లలు చక్కగా చదివించుకోవాలని పమిడిముక్కల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని కపిలేశ్వరపురం భవిత సెంటర్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగ విద్యార్థులు ప్రభుత్వం ఇచ్చే రాయితీలను వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రజిని, ఉపాధ్యాయులు శ్యామ్, అంగన్వాడి టీచర్ లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు** : కోడూరులోని వనరుల కేంద్రం వద్ద కోడూరు మండలం ఐ.ఆర్.టి రంగాదేవి ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు రామదాసు, శ్రీనివాసరావు విద్యార్థులకు చదువు, ఆటపాటల విషయంలో పలు సలహాలు సూచనలు చేశారు.



గన్నవరంలో మాట్లాడుతున్న మండలి రాజేష్

అనంతరం ఆట పోటీలలో గెలుపొందిన 85 వికలాంగ విద్యార్థులకు ఒక్కొక్కరికి 400 రూపాయలు చొప్పున స్కాలర్షిప్ ది మండల పరిషత్ టీచర్స్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ అవనిగడ్డ వారు అందించిన నగదును అందజేశారు. టీచర్ సొసైటీ కార్యదర్శి ఎం ప్రేమ్చంద్, డైరెక్టర్ ఎస్ సూరయ్య, యు.ప్రసాద్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : స్పందన మానసిక వికాస కేంద్రంలో వికలాంగులకు చేస్తున్న సేవలు అద్భుతమని ఎపీ.ఐ.ఐ.సీ డైరెక్టర్ మండలి రాజేష్ అన్నారు. గన్నవరం మండలం దావాజీ గూడెం లో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రంలో మంగళవారం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, జనసేన పార్టీ రాష్ట్ర మీడియా కో.ఆర్డినేటర్ గరికిపాటి శివశంకర్, ప్రముఖ ఆర్థిక నిపుణులు గన్నే వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండల పరిషత్ ఆవరణలోని భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సమగ్ర శిక్ష కష్ణాజిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ రాముల నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా వైస్ ఎంపీపీ సుధీర్, ఎంపీడీవో టి స్వర్ణలత, జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి, కో ఆప్టెడ్ మెంబర్ గౌసాని, ఎంపిటిసి కిషోర్, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్** : బాపులపాడు మండలం వీరవల్లి ఎంపీపీ మెయిన్ స్కూల్ లోని భవిత కేంద్రంలో వికలాంగ దినోత్సవ వేడుగులు ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివద్ధి కమీటి ఛైర్మన్ గుండపనేని ఉమావరప్రసాద్, ఎంపిటీసీ అమతపల్లి సూర్యనారాయణ, మండాది రవీంద్ర పాల్గొన్నారు.. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : వికలాంగులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక విద్య, పరికరాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ 2 జి గోపాల్ రావు కోరారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్ఇఆర్ఎం హై స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రభుత్వం సమగ్ర శిక్షణ ద్వారా అనేక అలవెన్సులు, ఫిజియోథెరపీ క్యాంపులు, ట్యాబ్ ల ద్వారా బోధన, ఉపకరణాలు పంపిణీ వంటివి అందిస్తోందని, విద్యార్థులు, తల్లిదండ్రులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు పి. చలపతి రావు, రమణ, ఐఇ ఆర్ పి అబ్దుల్ హమీద్, విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నాగాయలంక** : మండలంలోని కొత్తపాలెం భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎ.రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీచర్ కోపరేటివ్ సొసైటీ అవనిగడ్డ వారు భవిత కేంద్రంలో ఉన్న 38 విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 350/- చొప్పున ఆర్థిక సహాయం అందించారు. మండల రెవిన్యూ అధికారి ఎం. హరినాథ్, డీప్యూటీ తహసీల్దార్ ఎండీ. రఫీ, ఇఒపిఆర్డి కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వికలాంగుల కోసం ప్రస్తుతం ఉన్న ఆప్షన్స్ విధానాన్ని మార్పు చేయాలని మోపిదేవి చిల్డ్రన్స్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఐదు సబ్జెక్టులు వికలాంగులు రాసుకునే ఆప్షన్ ఉండగా ఈ విద్యా సంవత్సరం నుంచి అన్ని సబ్జెక్టులు లేదా ఐదు సబ్జెక్టులు అనే ఆప్షన్ ని ఆన్లైన్లో ప్రవేశ పెట్టాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దీనివలన మానసికంగా దఢంగా ఉన్న విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు రాసుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల** : మండలంలోని శ్రీకాకుళం గల భవిత కేంద్రంలో ఘంటసాల ఎమ్ ఇ ఓ-2 మహమ్మద్ మోమిన్ అధ్యక్షతన ఆయన మాట్లాడారు. ఎంపీటీసీ తాడికొండ చిన్నా (వెంకటేశ్వర),. శ్రీకాకుళం సర్పంచ్ ముమ్మనేని రావిప్రసాద్, హై స్కూల్ హెడ్మాస్టర్ అనుపల్లవి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస రావు, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి నాగబాబు పాల్గొన్నారు.

'మీకోసం' అర్జీలు పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసంలో వచ్చే అర్జీలకు సంబంధిం చిన సమస్యలు కరెక్ట్గా క్లాసిఫికేషన్ జరగాలని, సరైన ఎండార్స్మెంట్తో పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) జయలక్ష్మి మంగళవారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో వచ్చిన అర్జీల పరిష్కారం, నీటి తీరువా వసూళ్లు, భూముల రీ సర్వేపై ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారం, ఫ్రీ హెూల్డ్ భూముల వెరిఫికేషన్ తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ తమ నివాసం నుండి వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రజల నుండి అందే గ్రీవెన్స్లో ఎక్కువ శాతం రెవెన్యూ సంబంధించినవి కావటం చేత రెవెన్యూ పిటిషన్స్ స్వీకరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు సూఐచించాంసూచించగా, కలెక్టరేట్లో మీకోసం హాలు ప్రక్కనే సేవల కేంద్రం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, గ్రీవెన్స్ సెల్ సూపర్నెంట్ బేగ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి జగ్గయ్యపేట: ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కే శ్రావణి అడిషనల్ జూనియర్ జడ్జ్ ఎం శోభ రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని వారి హక్కులకు భంగం వాటిల్లకుండా వారికి తోడ్పాటు అందించాలని వారు కోరారు. నేటి ప్రభుత్వాలు కూడా వారికి ప్రత్యేక పథకాలను అందిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపాగ సుందర్ రావు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ టి యల్ నరసింహారావు, న్యాయవాదులు పి సత్య శ్రీనివాసరావు, వై ధనుంజయుడు, ఎం గోపీనాథ్ ,ఎం బసవరాజు, కే శ్రీనివాసరావు, చిల్లకల్లు, జగ్గయ్యపేట ఎస్సైలు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయలు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి జి.కొండూరు : మండలంలోని వెలగలేరు గ్రామంలో ఉన్న జగనన్న కాలనీలో సిపిఎం నేతలు మంగళవారం పర్యటించారు . నేరుగా లబ్ధిదారులతో మాట్లాడి మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పగడాల వీరాంజనేయులు మాట్లాడుతూ కోట్ల రూపాయలు గత ప్రభుత్వం వెచ్చించి నివాసయోగ్యం కానీ భూములను లబ్ధిదారులైన నిరుపేదలకు అందించేందుకు కొనుగోలు చేసిందన్నారు. కాంట్రాక్టర్లు కనీస నాణ్యత ప్రమాణాలు లేకుండా గృహాలను ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారన్నారు. దీనిపై ప్రభుత్వ పర్యవేక్షణ కూడా లేదని, పలు గహాలు బీటలు వచ్చి కొన్ని గోడలు కూడా కూలిపోయే పరిస్థితి నెలకొందన్నారు. ఆగస్టు సెప్టెంబర్ లో వచ్చిన బుడమేరు ప్రవాహానికి కాలనీలో మొత్తం 11 అడుగుల మేర వరద నీరు చేరిందన్నారు. కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేసి అక్కడ ప్రజలు నివసించేందుకు అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్,జి కొండూరు సిపిఎం సీనియర్ నాయకులు పంది సాంబశివరావు,మండల కార్యదర్శి కొంక బాలకష్ణ పాల్గొన్నారు.



జగనన్న కాలనీలో పర్యటిస్తున్న నాయకులు

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల ముంపు బారిన పడిన బాధితులకు లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ సభ్యులు 50 కిట్లు పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక లయన్స్ మల్టీ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని వరద ముంపు బాధితులకు నిత్యావసర వస్తువులు, దుస్తుల కిట్లు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా గవర్నర్ గద్దె శేషగిరిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ గుడివాడ నిర్వహించిన కార్యక్రమాలను గవర్నర్ గద్దే అభినందించారు. ఈ సందర్భంగా రీజనల్ ఛైర్మన్ ఉప్రద్రష్ట రాంబాబు 50 మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఉప్పలపాటి సతీష్, కార్యదర్శి జి.వేణు, కోశాధికారి పి.సుబ్రహ్మణ్యం, కష్ణకిషోర్, వాసు, ప్రగతి, సంఘమిత్ర సభ్యులు పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాలైన ఇబ్రహీంపట్నం పెర్రి భవిత సెంటర్లో, ఎంపీయుపి పాఠశాల, కొటికలపూడి విద్యార్థులకు కిట్లను మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ పుష్పలత చేతుల మీదుగా పంపిణీ చేశారు. సెప్టెంబర్ నెలలో వచ్చిన వరద ప్రభావిత ప్రాంతాల విద్యార్థులకు ఏపిటిఎఫ్ కిట్లను పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రతి విద్యార్థికి రెండు దుప్పట్లు రైటింగ్ ప్యాడ్ పెన్నులు తో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసిం, ఇబ్రహీంపట్నం మండల శాఖ ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసరావు జిల్లా కౌన్సిలర్ షేక్ మునీర్ భాష, కోటికలపూడి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సిహెచ్ నరసింహారావు భవిత సెంటర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం తక్కువ ధరకు కొంటే చర్యలు : ఎంఎల్ఏ

ప్రజాశక్తి-చల్లపల్లి : మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం కొంటే చర్యలు తీసుకుంటామని అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో రైతులు, మిల్లర్లు, అధికారులతో ధాన్యం కొనుగోళ్ళపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎంటీయూ 1262, ఎంటీయూ 1318 రకం కూడా తప్పనిసరిగా కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, దివితాలూకా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీహెచ్.శ్రీనివాసరావు, ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఎంపీడీఓ డాక్టర్ అనగాని వెంకటరమణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి రానివ్వమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి మండలాల్లో ఎమ్మెల్యే



మోపిదేవి మండలంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ బుద్ధప్రసాద్

పర్యటించారు. అధికారులు, రైతులు, మిల్లర్లతో సమీక్షలు నిర్వహించి సమస్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా మోపిదేవిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏ ఒక్క రైతుకు సమస్య వచ్చినా పరిష్కారం చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే 1,288 మంది రైతుల నుంచి 9426.6 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.19 కోట్లు చెల్లించినట్లు వివరించారు. ఏదైనా సమస్య వస్తే నేరుగా తనకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, తహసీల్దార్ మేడపాటి శ్రీవిద్య, ఏవో హెప్సిబా రాణి, మిల్లర్లు పాల్గొన్నారు.

ట్రాఫిక్పై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి- నందిగామ : ట్రాఫిక్ ఎడిసిపి ప్రసన్నకుమార్ , ఏసిపి తిలక్ ఆధ్వర్యంలో సిఐ సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం నందిగామ ట్రాఫిక్ ఎస్సై నరేష్ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించటం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నందిగామ పట్టణం గాంధీ సెంటర్లో ట్రాఫిక్ ఎస్సై నరేష్ అవగాహన సదస్సు నిర్వహించారు.ట్రాఫిక్ ఎస్సై నరేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగిన ప్రాణా హాని ఉండదన్నారు.

సైబర్ నేరాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - వత్సవాయి : సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వత్సవాయి ఎస్సై ఉమామహేశ్వరరావు సూచించారు. మండలంలోని డబ్బాకుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సమీపంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని మోసపూరిత యాప్లు వస్తున్నాయి అన్నారు. వాటికి ఓటీపీలు బ్యాంకు వివరాలు చెప్పాలని కోరుతూ వచ్చే ఫోన్ లకు స్పందించకూడదని తెలిపారు గ్రామాల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ఎల్ హెచ్ఎం యాప్లో నమోదు చేసుకుంటే పోలీసులు ఇంటి వద్దకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. అనంతరం సైబర్ నేరాలపై మైకు ప్రచారాన్ని ప్రారంభించారు.



ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : ఆటియా పాటియా స్టేట్ లెవెల్ ఛాంపియన్షిప్ పోటీల్లో స్థానిక ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆటియా పాటియా స్టేట్ లెవెల్ షేప్ పోటీలు నవంబర్ 30 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు వెస్ట్ గోదావరి జిల్లాలో జరిగాయని ఈ పోటీల్లో కృష్ణ జిల్లా తరఫున తమ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారన్నారు. ఎస్.హనుమాన్ నాయక్, పి.భార్గవ్ తేజ, వెంకట్ నరేంద్రారెడ్డి, రవితేజలను కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.



బాక్సింగ్ పోటీలకు కెబిఎన్ విద్యార్థులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పంజాబ్‌లోని గురునానక్‌దేవ్ యూనివర్శిటీలో మహిళలు, పురుషుల విభాగాల్లో త్వరలో జరుగబోయే అఖిల భారత స్థాయి బాక్సింగ్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కె.బి.ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. మంగళవారం కాలేజీలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నవంబరు 29న ఆంధ్ర లయోలా కళాశాలలో జరిగిన కష్ణా యూనివర్శిటీ అంతర కళాశాలల పురుషులు, మహిళల బాక్సింగ్ పోటీల్లో విజయం సాధించడం ద్వారా జాతీయ పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. పురుషుల విభాగంలో ఎం.శ్రీను, వై.వినయ్, జి.వీరాంజనేయులు, బి.ద్రావిడ్, మహిళల విభాగంలో వి.రక్షిత, దీపాంజలి, ఆర్.రోహిణి, ఎస్.కె.నస్రీన్ అర్హత సాధించారన్నారు. కష్ణా యూనివర్శిటీలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ బాక్సింగ్ అవార్డు కూడా తమ విద్యార్థులు గెలుచుకున్నారని చెప్పారు. విజేతలను హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వ్యాయామ విభాగాధిపతి డి.హేమచంద్రరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్ రమేష్, డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ వీరిని అభినందించారు.

స్టోరేజ్ సొల్యూషన్స్ ఉత్పత్తులు ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

ప్రముఖ కంప్యూటింగ్, మొబిలిటీ ఉత్పత్తుల విక్రయదారుగా పేరు తెచ్చుకున్న సంస్థ హుండియా ఇన్ఫో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందినఐటీ స్యోరేజ్ సొల్యూషన్స్ లో అగ్రగామి ఈవీఎం బ్రాండ్ తాజాగా మేడ్ ఇన్ ఇండియా స్టోరేజ్ ఉత్పత్తులను లాంచ్ చేస్తున్నట్లు సంస్థ ఇంఛార్జి విశాల్ .హెచ్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో నూతన ఉత్పత్తుల పరిచయ కార్యక్రమం సోమవారం ఉదయం జరిగింది. స్థానికంగా అభివద్ధి చేసిన , ఇక్కడే తయారైన మేడ్ ఇన్ ఇండియా స్టోరేజ్ సొల్యూషన్స్ ను పరిచయం చేసిన మొట్ట మొదటి భారతీయ బ్రాండ్ గా ఈవీఎం నిలుస్తుందని ఆ సంస్థ ప్రతినిధి విశాల్ హుండియా చెప్పారు. స్టోరేజ్ సొల్యూషన్స్ లో ఇదొక మైలురాయిగా అభివర్ణించవచ్చు అన్నారు.హుండియా ఇన్ఫో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన ఈవీఎం సంస్థ ఐటీ స్టోరేజ్ సొల్యూషన్స్ లో నెంబర్ వన్ సంస్థగా ఉందన్నారు. తాజాగా 25 కోట్లకు పైగా ఉత్పత్తుల మైలురాయిని ఈవీఎం అందుకుందన్నారు. ఇప్పుడు మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను లాంచ్ చేయడం ద్వారా... స్థానిక ఆవిష్కరణలకు మరింత ప్రచారం తేవాలని భావిస్తోందని చెప్పారు.

ప్రత్యేక వస్త్రాభరణాలతో ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారతదేశం నలుమూలల నుండి అద్భుతమైన గొప్ప వస్త్రాలను సేకరించి అందించే ప్రముఖ ఎగ్జిబిషన్ సూత్రా హోటల్ నోవెటాల్‌లో మంగళవారం ప్రారంభించారు. వధువు అయినా, వివాహ వేడుకలలో పాల్గొనే అతిథి అయినా అద్భుత వస్త్రాలను సూత్రా వివాహ సేకరణల ప్రదర్శన అందిస్తుందని నిర్వాహకులు కె.రాజు తెలిపారు. ఈ ప్రదర్శన బ్రైడల్ ఆభరణాలు, రీగల్ ఉపకరణాలు నుండి విలాసవంతమైన గృహాలంకరణ వస్తువుల వరకు అన్ని ఈ ప్రదర్శనలో లభిస్తాయన్నారు. సూత్ర వెడ్డింగ్ స్పెషల్ ఎగ్జిబిషన్ హోటల్ నోవాటెల్‌లో డిసెంబర్ 3 అండ్ 4 తేదీల్లో రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నామన్నారు. సూత్రా ప్రదర్శనలో ముంబైకు చెందిన ఎస్‌పి డిజైనర్ జ్యువెలరీ, శ్రీ కాళింది క్రియేషన్, ది జిగ్స్ కలెక్షన్, గుంటూరు పూజా సెలెక్షన్స్, సదా, కాశ్మీర్ హౌస్, లుక్నోవి కుర్తీస్, ప్లాజో, కష్వీ హేండ్ లూం, గాల్స్ గ్యాలరీ, మోహిని ఫ్యాషన్ కోల్‌కతా, హౌస్ ఆఫ్ సానిక్స్, కిడ్స్ వండర్ల్యాండ్ , చేనేత చీరలు తదితర ఫ్యాషన్ సంస్థల డిజైన్లు ఏర్పాటు చేశామన్నారు. భారతీయ వివాహాల కళాత్మకత, సంప్రదాయాన్ని ప్రతిబింబించే హస్తకళాత్మకమైన లెహంగాలు, ఆకర్షణీయమైన చీరలు, టైమ్‌లెస్ షేర్వాణీలు వగైరా విస్తృత శ్రేణిలో అందుబాటులో ఉన్నాయన్నారు. సాంప్రదాయ హస్తకళను ఆధునిక శైలితో సమ్మిళితం చేస్తూ సూత్రా ప్రత్యేకమైన సేకరణలతో అందించే వస్త్రాలు వివాహ వేడుకల మరింత వైభోపేతం చేస్తాయనీ, మెహందీ వేడుక నుంచి గ్రాండ్ రిసెప్షన్ వరకు ప్రతి వేడుకకు అవసరమైన ఎన్నెన్నో వస్త్రాలు ఉపకరణాలను సుత్రాలో చూడవచ్చని చెప్పారు.



కృత్రిమ అవయవాల పంపిణీ





మాట్లాడుతున్న బొండా ఉమా (పక్కన) కృత్రిమ కాలు అందజేస్తున్న దృశ్యం

విజయవాడ : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా సుధీక్షణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 100 మంది వికలాంగులకు దాదాపు 10 లక్షల విలువ చేసే కృత్రిమ కాళ్ళను అందజేశారు. రోడ్డు, ఇతర ప్రమాదాల్లో కాళ్ళు కోల్పోయిన వివిధ ప్రాంతాలకు చెందిన వారికి అందజేశారు. ఆంధ్రప్రదేశ్ 5, తెలంగాణ 4 విద్యార్థులకు రోబోటిక్ లెగ్స్‌ని ఎన్‌ఆర్‌ఐ దాతల సహాయంతో అందించినట్లు సుధీక్షణ్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ చిగురుపాటి విమల తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమా, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కర్ రావ్, ఎస్ఎల్‌వి డెవలపర్స్ చైర్మన్ పి.శ్రీనివాసరాజు, డిటిసి అడ్మిన్ బి.రాజా రత్నం, ఫౌండేషన్ సభ్యులు వాలంటీర్లు పాల్గొన్నారు.

హోటళ్లకు లైసెన్సు లేకుంటే చర్యలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో ఫుడ్ లైసెన్స్ లేకుండా హోటల్స్ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న హోటల్ నిర్వాహకులకు నందిగామ పురపాలక సంఘం కమిషనర్ ఈవీ రమణబాబు వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం పట్టణంలో పర్యటిస్తూ ప్రజల ఆరోగ్యానికి హాని కలగజేస్తే చూస్తూ ఊరుకోనన్నారు. పట్టణ పరిధిలోని సీఎం రోడ్డులోని హోటల్స్ ను తనిఖీ చేశారు. హోటల్ యజమానులు ఫుడ్ లైసెన్సు లేకుండానే వారి ఇష్టానుసారముగా రోడ్డు మీద నిర్మించిన డ్రైనేజి ల మీద వారి దుకాణాలు నిర్వహిస్తుంటే వారు వేసే చెత్తతో డ్రైనేజ వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. హోటల్స్ నుంచి వచ్చే వ్యర్థాలకు పోవు మార్గం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

రబీ పంటలు నమోదు చేసుకోండి

ప్రజాశక్తి - తిరువూరు :

రబీ పంటలు సాగు చేసే రైతులు వాటి వివరా లను రైతు సేవ కేంద్రాలలో నమోదు చేయించు కోవాలని తిరువూరు మండల వ్యవసాయాధి కారిణి పి.పద్మ కోరారు. మండలంలోని రోలుపడిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన పథకంలో లబ్ధి పొందే రైతులు తాము వేసే పంటల వివరాలు నమోదు చేయించుకోవాలని కోరారు. వరి, మొక్కజొన్న పంటలకు ఎకరాకు రూ.126 చొప్పున ప్రీమియం చెల్లించాలని, వరి పంట నమోదుకు డిసెంబరు 31, మొక్కజొన్న పంటకు డిసెంబరు 15 చివరి తేదీగా నిర్ణయించారన్నారు.

బాలచైతన్య స్ఫూర్తి ఆటల పోటీలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో గెంటేల వెంకట జోగయ్య బాయ్స్ హైస్కూల్‌లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో మంగళవారం బాలచైతన్య స్ఫూర్తి ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావుతో కలిసి రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ బలుసుపాడు గురుదాం వ్యవస్థాపకులు ప్రముఖ తాత్వికులు గంటేల వెంకటరమణ 8 సంవత్సరాల క్రితం బాలచైతన్య స్ఫూర్తి నామకరణంతో విద్యార్థులకు వివిధ క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఉచిత కంటి పరీక్షల శిబిరం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాంపిళ్ల తిరుమలదేవి జయంతి సందర్భముగా రాంపిళ్ళ తిరుమలదేవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత నేత్ర వైద్య శిబిరం చిట్టినగర్ శ్రీ నగరాల మహాలక్ష్మి అమ్మవారి కళ్యాణ మండపం నందు మంగళవారం బోడేపూడి నారాయణ మరియు ఆప్టమిస్ట్ డాక్టర్ పిళ్ళా షణ్ముఖ్ ఆధ్వార్యంలో కంటి పరిక్షలు నిర్వహించారు. సుమారుగా 300 మందికి మరియు నామమాత్రపు సంపూర్ణ శుక్లాలు ఉన్నటువంటి వారికి ఉచితంగా మందులు, కళ్ళజోడులు అందజేశారు. కంటి ఆపరేషన్లు కావల్సిన వారికి అతి తక్కువ ఫీజుతో, కళ్ళ ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ నగరాల ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ మరియు రాంపిళ్ళ తిరుమలదేవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు పిళ్ళా మోహనరావు తెలిపారు.

భవానీ దీక్షా విరమణల ఏర్పాట్లు పర్యవేక్షణ



ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం దుర్గగుడి దేవస్థానం నందు ఈనెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరగబోవు భవానీ దీక్షా విరమణలు పురస్కరించు కొని ఏడిసిపి గున్నం రామకృష్ణ, ఆలయ అధికారులు మంగళవారం పర్యవేక్షణ చేశారు. భవానీ దీక్షా విరమణలకు పెద్ద సంఖ్యలో విచ్చేయు భవానీ భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయుటలో భాగంగా ఆలయ ఈఈ టి. వైకుంఠరావు, ఏసీపీ రామకృష్ణ, నగర పశ్చిమ ఏసీపీ దుర్గారావు, సీఐ గురుప్రకాష్ మరియు ఆలయ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి హోమ గుండాల ఏర్పాటు, అన్నదానం, ప్రసాదం కౌంటర్లు, క్యూ లైన్లు, కేశఖండనశాల, బందోబస్త్ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై క్షేత్ర స్థాయిలో సమీక్షించారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భవానీపురం : ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కరాటేలో ప్రతిభ కనపరిచిన తంగా తేజశ్రీ సాయికి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఆర్థిక సాయం అందించారు. ఊర్మిళానగర్‌లోని మమతా దేవి విద్యానికేతన్‌కు చెందిన తేజశ్రీ సాయి ఈ నెల పంజాబ్ లుధియానాలో జరగనున్న జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైంది. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ 8వ తరగతి చదువుతున్న తంగా తేజశ్రీ సాయిను అభినందించారు. 13 ఏళ్ల వయసులోనే అండర్ -14 విభాగంలో జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించిన తల్లితండ్రులను కొనియాడారు. చిన్నారి తేజశ్రీ విజయం సాధించాలని ఆకాంక్షించారు. కూటమి నేతలు పత్తి నాగేశ్వరరావు, బొమ్ము గోవింద, రవి తదితరులు పాల్గొన్నారు.

7 మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ 'చైతన్య జూనియర్ అండ్ డిగ్రీ కాలేజ, నందిగామ'లో డిసెంబర్ 07వ తేదీ శనివారం 'మెగా జాబ్ మేళా' నిర్వహిస్తున్నట్లు కాలేజ్ ప్రిన్సిపాల్ అమరనేని కార్తీక్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో నిట్ ఐసిఐసిఐ బ్యాంకు, ఎక్స్‌పీరియర్స్, టాటస్ బిపిఒ సర్వీస్ ఇండియా, ఇండో ఎం.ఐ.ఎం, ఇన్నిలోమ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, పానాసోనిక్, టాటా కెమికల్స్ లిమిటెడ్, కె.ఎం.ఎల్, ఇండస్ కాఫీ ప్రైవేట్ లిమిటెడ్ మరియు హొండాయి మోబిస్ కంపెనీల్లో రిలేషన్షిప్ మేనేజర్, టెలిసేల్స్ రెప్రజెంటేటివ్, బి.పి.ఒ (ఇంగ్లీష్/తెలుగు), ప్యాకింగ్ అసిస్టెంట్, ఆపరేటర్ %ద% టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. పై ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమో, డిగ్రీ అండ్ బి.టెక్ ఉత్తీర్ణులైన 35 సంవత్సరాలలోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ. 12వేలు నుండి రూ.16వేలు వరకు జీతం ఇన్సెంటివ్స్, భోజనం, వసతి అండ్ రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుందని తెలిపారు. దయం 9 గంటలకు సర్టిఫికెట్స్, జిరాక్స్ లతో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 9951542075, 96669 64444, 6300490400 సంప్రదించాలని కోరారు.

టేబుల్ టెన్నిస్‌కు నిమ్రా విద్యార్థి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జెఎన్‌టియు కాకినాడ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వారి ఆధ్వర్యంలో జరిగిన అంతర్ కళాశాల టేబుల్ టెన్నిస్ మెన్ అండ్ ఉమెన్ సెలక్షన్ ట్రయల్స్ లో నిమ్రా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నాలుగో సంవత్సరం సిఎస్ఇ విద్యార్థి షేక్ అబ్దుల్ రియాస్ సెలెక్ట్ అయ్యాడు. డిసెంబర్ 10 నుండి 14 వరకు జరుగు విఐటి యూనివర్సిటీ, వెల్లర్‌లో జరగబోయే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొంటారని కళాశాల యాజమాన్యం తెలిపింది. నిమ్రా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అక్బర్ ఖాన్, కళాశాల వయసు ప్రిన్సిపాల్ షేక్ షరీఫ్, కళాశాల వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ ఎం సత్తార్ ఖాన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నాసా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని శ్రీ చైతన్య విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సయ్యద్ ఐనూల్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి పుష్పలత చేతుల మీదుగా విద్యార్థులకు నాసా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక పరిశోధనల పట్ల ఆసక్తి పెంపొందించు కోవాలన్నారు.